

నక్షత్ర మిత్రులు
(BRINGERS OF THE DAWN)
Teachings from the pleiadians
బార్బరా మార్సిన్యాక్

🔺 **నక్షత్ర మిత్రులు (బార్బరా మార్సినాన్యాక్)** 🔺

★ Chapter -- 1 ★

★ కాలాంతర దూతలు ★

● మేం ప్లైడియన్లం! "ప్లైడిస్ నుంచి వచ్చిన సామూహిక శక్తులం.ఓ సుదీర్ఘ చరిత్ర మాది.మా పూర్వికులు సంపూర్ణత్వాన్ని సాధించుకున్న మరో విశ్వం నుంచి వచ్చారు.

● మీరు పూర్ణత్వాన్ని పొందబోతున్న గ్రహం మీద ఉన్నారు.మేం ఇప్పుడు మీకు సహాయం చెయ్యడానికి వచ్చాము.సంపూర్ణత్వాన్ని సమీపిస్తున్న మీకు ఆ బృహత్కార్యంలో చేదోడు వాదోడుగా ఉండటమే ఆ సహాయం.

● ఎంతో ప్రాముఖ్యత ఉన్న శుభ గడియ ఇది! ఈ భూమి మీద సంభవించబోతున్న మార్పు యావత్ విశ్వానికీ శుభపరిణామం!

●మిమ్మల్ని మీరు తెలుసుకోగలగడమే సంపూర్ణతలో తొలి అంశం.అలా మిమ్మల్ని మీరు తెలుసుకున్న తర్వాతే ఈ మహాయజ్ఞం ప్రయోగంలో మీరు ముందుకు పొగలుగుతారు.

● మన పూర్వికులు తమ విశ్వపరిపూర్ణత తర్వాత సర్వవిశ్వాలకూ అదే మూలకర్త అనీ, ప్రథమ హేతువనీ,లేక కాలంలో పయనిస్తున్న సృష్టికర్త అదేనని తెలుసుకున్నారు. సృజనాత్మకతే సృష్టిమూలమనే సత్యసారాన్ని గ్రహించగలిగిన పరిపూర్ణ విశ్వం నుంచే వారు వచ్చారు.ఆ రహస్య సారాన్ని తెలులుకోవడం వల్లనే మేమే సృష్టికర్తలం అని మేం తెలుసుకోగలిగాం.

● పరిపూర్ణులకు రెండు అవకాశాలు ఇవ్వబడుతాయి.మొదటిది అవకాశం సృష్టికర్తతో విలీనం అయిపోవడం - అంటే భ్రమణంలోనే,సృష్టి ప్రకంపాలలోనే కొనసాగడం.రెండవ అవకాశం తమ ఉనికిలోనే కొనసాగి అలాగే ముందుకు సాగడం.

● పరిపూర్ణతను సాధించుకున్న మన పూర్వికులు ప్రాథమిక సృష్టికర్త ప్రకంపనాలలోనే ఉండిపోక మన దగ్గరకు దూతలుగా రావడాన్ని ఎంచుకున్నారు - అతి సమీప భవిష్యత్తులోనే అందరూ కూడా సంపూర్ణతను అందుకోగలరు అని వాళ్ళు తెలుసుకున్నారు కనుక.అత్యంత సంక్లిష్టమైన సృష్టికర్తను మీరు సమీపించే తరుణం అసన్నం కాగానే మా నక్షత్ర సముదాయం నుంచి మీకు సహాయం అందుతుంది.

● భూమి మీది జీవ నిర్మాతలలో మా పూర్వికులు కూడా ఉన్నారు.మా పూర్వీకులే మీ పూర్వికులు కూడా! వాస్తవానికి ఇప్పటి మీరు గతంలోని మా కుటుంబీకులే.మన పూర్వికులు తమ జన్యు పరిజ్ఞానాన్ని (DNA సాంకేతికతను) భూ నిర్మాతలకు అందించారు.ఆ జన్యువులో ఉన్న పరిణామ ప్రణాళికే మీ జన్యువులోకి చేర్చబడి అందులోని ఓ అంతర్భాగంగా నిర్మించబడింది.

●మన పూర్వికులు తమ విశ్వపరిపూర్ణత తర్వాత సర్వవిశ్వాలకూ అదే మూలకర్త అనీ, ప్రథమ హేతువనీ,లేక కాలంలో పయనిస్తున్న సృష్టికర్త అదేనని తెలుసుకున్నారు. సృజనాత్మకతే సృష్టిమూలమనే సత్యసారాన్ని గ్రహించగలిగిన పరిపూర్ణ విశ్వం నుంచే వారు వచ్చారు.ఆ రహస్య సారాన్ని తెలులుకోవడం వల్లనే మేమే సృష్టికర్తలం అని మేం తెలుసుకోగలిగాం.

●పరిపూర్ణులకు రెండు అవకాశాలు ఇవ్వబడుతాయి.మొదటిది అవకాశం సృష్టికర్తతో విలీనం అయిపోవడం - అంటే భ్రమణంలోనే,సృష్టి ప్రకంపాలలోనే కొనసాగడం.రెండవ అవకాశం తమ ఉనికిలోనే కొనసాగి అలాగే ముందుకు సాగడం.

●పరిపూర్ణతను సాధించుకున్న మన పూర్వికులు ప్రాథమిక సృష్టికర్త ప్రకంపనాలలోనే ఉండిపోక మన దగ్గరకు దూతలుగా రావడాన్ని ఎంచుకున్నారు - అతి సమీప భవిష్యత్తులోనే అందరూ కూడా సంపూర్ణతను అందుకోగలరు అని వాళ్ళు తెలుసుకున్నారు కనుక.అత్యంత సంక్లిష్టమైన సృష్టికర్తను మీరు సమీపించే తరుణం

అసన్నం కాగానే మా నక్షత్ర సముదాయం నుంచి మీకు సహాయం అందుతుంది.

●భూమి మీది జీవ నిర్మాతలలో మా పూర్వికులు కూడా ఉన్నారు.మా పూర్వీకులే మీ పూర్వికులు కూడా! వాస్తవానికి ఇప్పటి మీరు గతంలోని మా కుటుంబీకులే.మన పూర్వికులు తమ జన్యు పరిజ్ఞానాన్ని (DNA సాంకేతికతను) భూ జీవిత నిర్మాతలకు అందించారు.ఆ జన్యువులో ఉన్న పరిణామ ప్రణాళికే మీ జన్యువులోకి చేర్చబడి అందులోని ఓ అంతర్భాగంగా నిర్మించబడింది.

●మేం మీ భవిష్యత్కాలం నుంచి మీ వర్తమానములోకి పయనించి వచ్చాము.మీరు కాలాన్ని 3 పరిధుల ఆవరణ ఉన్న ఓ వాస్తవంగా(3 - dimensional reality) గానే అపార్థం చేసుకున్నారు.దాన్ని మీరు నిమిషాలలో,డిగ్రీలలో కొలుస్తున్నామని నమ్ముతున్నారు. కానీ కాలం మీరు ఊహిస్తున్న దానికంటే ఎంతో విస్తృతమైంది.

●వాస్తవంలో కాలం సమాచారాన్ని సంకేతాలుగా మార్చుకుంటూ దానితోనే ఆడుకుంటూ ఉంటుంది. అదే సమయంలో అది స్వయంగా సాగుతూ,గందరగోళంగా విరూపం చెందుతూ,మెలి తిరుగుతూ ఇతర వాస్తవాలలోకి మిమ్మల్ని అనుమతిస్తుంది.కేవలం ఓ దీర్ఘావృత్తాకార కాలం మెలికలో మీరు సంచరించి అది ఓ ఘన పదార్థం కాదు అనీ, ఓ వాస్తవం కూడా కాదనే విషయంతో బాటు మరెన్నో యదార్థాలను కూడా దర్శించవచ్చు.

●నిజానికి వాస్తవలన్నీ ఖచ్చితాలు కానేకావు!అందువల్ల భవిష్యత్ అనేది ముందుగానే శాసింపబడి ఉండదు!నిజానికి భవిష్యత్ అన్నది అసంఖ్యాక సంభావ్యతల అవకాశం మాత్రమే.

●ఈ సమయం మాకు సందర్భోచితంగా అనిపిస్తున్నందువల్ల ఈ భూమిపై మరింత సానుకూలమైన సంభావ్యతను ప్రవేశపెడుతున్నాం. మీ భూమి మీదకి మా కాంతిని ప్రసరింపజేయాలని ఉవ్విళ్లూరుతున్నాం. ఈ భూమిని ఓ అంతర్విశ్వ సమాచార విశ్లేషణ,వినిమయ ప్రసార కేంద్రం(inter galactic exchange center of information) గా తీర్చిదిద్దాలనేదే మా ఆశయం.

●కాలం లోంచి వెనక్కు పయనించి మీ ప్రస్తుతం లో మేం నాటుతున్న ఈ విత్తనం మా ఆకాంక్షను సంభవం చేస్తుంది. ఈ యత్నం మీ భూమిని,మీ భవిష్యత్తును,మా వర్తమానాన్ని,యావద్విశ్వాలని ప్రభావితం చేస్తుంది.

●ఇదో సంచలన వార్త!పరిణామ క్రమం తీర్చిదిద్ద బడుతున్న ఈ శుభ సమయంలో మీరు జీవించి ఉండడం ఓ మహత్తరమైన అవకాశం!ఎంతో అదృష్టవంతులు మీరు!

●ఈ మహాయజ్ఞంలో మీకు తోడ్పడటానికి విశ్వం నలుమూలల నుంచీ ఎన్నో శక్తులు భూమిపై కేంద్రీకృతం అవుతున్నాయి!రోదసీలో మీ భూమి చుట్టూ ఎన్నో రోదసీ నౌకలు నిలిచి విశ్వశక్తిని అన్నవైపుల నుంచీ మీ భూమిపైకి గుప్పిస్తున్నాయి!ఎంతో విలువైన కాంతి కిరణాలు అనేక నక్షత్రాల సూర్యకుటుంబాల నుంచి భూమి మీదకు ప్రసరింపబడుతున్నాయి.

★కాంతి అంటే ప్రజ్ఞాన సమాచారం!

●మీపైకి ప్రసరింపబడుతున్న పరిజ్ఞానాన్ని అందుకోవడానికి మీ శరీరం సమాయత్తమై,దాన్ని స్వీకరించి,మీలో నింపుకొని,సర్వులపై పునఃప్రసారం చేయగలగాలి.మీలో ఎంతో మందికి దూరశ్రవణ, దురప్రసార(టెలిపతి) యంత్రాంగం మీ మీ శరీరాల్లో నిర్మితమవుతుంది.రోదసీ నౌకలతో అది అనుసంధింపబడి సంకల్ప మాత్రాన ఎంతో పరిజ్ఞానం మీకు లభ్యమవుతుంది.

●పరిపూర్ణ చైతన్యం (super consciousness) సంప్రాప్తించే పద్ధతి ఇదే.ఇలాగే మీరు పరిపూర్ణులవుతారు.నేను పరిపూర్ణుడిగా ఎలా తయారవ్వాలి?అనే దిగులు మీకు అక్కర్లేదు.మీరు స్వయంగా ప్రాజ్ఞులే.కేవలం ఆ విషయాన్ని మీరు స్మృతిలోకి తెచ్చుకుంటే చాలు.జ్ఞప్తి చేసుకుంటే చాలు.

●జ్ఞానస్మృతి మేళవించే శుభతరుణంలో భూమిని ఆవరించి ఉన్న మాయ తెరలు తొలగిపోయి ప్రజ్ఞానం మీలోకి ప్రసరిస్తుంది.దాన్ని విశ్లేషించే సామర్థ్యం పెరిగేకొద్దీ మరింత పరిజ్ఞానం మీకు అందుతుంది. అతి తక్కువ

సమయంలో అతివేగంగా మీరు ఎదుగుతారు.!

●పది సంవత్సరాలలో ఒక శతాబ్దపు కఠోర పరిశ్రమతో సంపాదించగల జ్ఞానాన్ని అతి సులువుగా ఆకళింపు చేసుకోగలుగుతారు.అప్పుడు మీరు ఎలా ఉంటారో, మీరు ఎవరో మీకే తెలుస్తుంది. మీలో ఎందరో రోదసీ నౌకల్లో గ్రహాంతర యానాలు చేస్తారు.కాంతి శకములోకి ప్రవేశించి ఏనాడూ మీరు ఊహించి ఉండని అద్భుత ప్రపంచాలను సందర్శిస్తారు.ఎన్నో జ్ఞాపకాలను మీలో నింపుకుంటారు.

●మూడు పరిధుల ఆవరణ ఉన్న జగత్తు సాంద్రత అనూహ్యంగా తగ్గిపోయి పెక్కు అవరణలున్న(మల్టి డైమెన్షనల్) భౌతిక తలం ఏర్పడుతుంది!మీ శరీరానికి ఇప్పుడున్నంత భౌతికసాంద్రత ఉండదు. పరిణామక్రమాన్ని అధ్యయనం చెయ్యడానికే మీరు వచ్చారు కనుక అదే మీ జీవితంగా తయారవుతుంది. ఎన్నో వాస్తవాలలో ఏక కాలంలో మీరు జీవించగలుగుతారు.

●మీలో అంతర్లీనంగా అన్ని సమాధానాలు ఉన్నాయి. బయటి నుండి మీ మనస్సుకు వస్తున్న ప్రశ్నలకు సమాధానాలను మీలోంచే మీరు రాబట్టాలి!అందుకోసం మీరు చేయాల్సిందల్లా సమాధానాలన్నీ మీలోనే ఉన్నాయని పూర్తిగా విశ్వసించడం మాత్రమే!

●భూమిపై మీ చరిత్ర ఎన్నోసార్లు మారింది!మీ భూమి ఉపరితలాలలో ఎన్నో ప్రహసనాలు జరిగాయి!ఎన్నిసార్లో మీకు సహాయం అందింది!విభిన్న విశ్వగ్రహాంతర వాసులు ఎందరో ఎన్నిసార్లో ఈ భూమి మీదకు వచ్చారు!మీ అభివృద్ధి కోసమే ఎందరో మీ కర్మ భూమి మీదకు వచ్చారు.వాళ్ళనే మీరు దేవుళ్ళుగా చిత్రీకరించుకొని వాస్తవాలను వక్రీకరించుకున్నారు.

●ఈ మూడు పరిధుల ఆవరణ ఉన్న విశ్వం మహాబలియమైన సంభవాలకు పుట్టినిల్లు.అత్యంత సంక్లిష్ట అవరోధాలకూ, అనంత విఘ్నలకు అనంత అవకాశాలు ఇక్కడే సాధ్యపడుతాయి.అనంత పరిష్కారాలు కూడా ఇందులోనే ఉన్నాయి.ఇన్ని నిర్బంధాల మధ్య మీరు సృజనాత్మకతను స్వీకరించి - సృష్టిచేస్తూ - మీరూ సృష్టిలో ఓ భాగమేనని,సృష్టికర్త మీ ప్రయత్నాల ద్వారానే నేర్చుకుంటున్నాడని గ్రహిస్తారు.

●కాంతి కుటుంబంలోని మనుషులే మీరు!జగతి గతిని మార్చడానికే,పరివర్తించడానికే,ఓ శుభపరిణామాన్ని సంభవం చేయడానికే మీరు జన్మించారు. ఈ మీ ప్రయత్నం ఒంటరి పోరాటం కాదు.మా అండదండలన్నీ మీకు ఉంటాయి. ఆ ప్రయత్నంలో మీకు కావలసిన జ్ఞానజ్యోతిని మీకు అందించే వారధులం మేం; మీరు పరిపూర్ణులైతే మేం కూడా బాగుంటాం.అందువల్లే మేం మీకు స్నేహితులం,మార్గదర్శకులం,మీకు సేవకులం కూడా.మిమ్మల్ని మేం సేవించగలిగితేనే మీ సేవలు కూడా మాకు అందుతాయి.

●ఆలోచనే సృష్టికి మూలమని మీరు అర్థం చేసుకోవాలి.ఏ పరిస్థితిలో మీరున్నా అందుకు కారణము మీ ఆలోచన మాత్రమే నన్న ఎరుక మీకు కలుగాలి. స్వేచ్ఛతో ఆలోచించే ఈ పరిస్థితిని మీరు ఎన్నుకున్నారన్న ప్రజ్ఞానము మీకు కలుగాలి.

★Chapter -- 2 ★

★ ప్రాథమిక సృష్టికర్త పయనం ★

●ప్రాథమిక సృష్టికర్త స్వయంగా ఆత్మాన్వేషణకు పూనుకుని,కేవలం తన తృప్తి కోసమే, స్వయంవ్యక్తికరణ కోసమే సృజనాత్మకంగా ఎన్నో ప్రయోగాలు చేశాడు.విశ్వాల రచన ఎన్నో విచిత్ర రీతులలో జరిగింది. ప్రాథమిక సృష్టికర్త తన సమస్త శక్తులనూ,జీవిత సారాలనూ ఈ విశ్వంలో తన అంశాలుగా పంపి ఈ విశ్వాన్ని పరిపూర్ణ స్వేచ్ఛజీవన సీమగా వృద్ధిచెందే అవకాశాన్ని కల్పించాడు.ఈ అంశాలనే ప్రస్తుతం మనం దేవుళ్ళు అంటున్నాం.

●ఈ భూమి ఎంతో రమ్యమైన ఉపగ్రహం!ఇది ఉంటున్న సూర్య కుటుంబం పాలపుంత విశ్వం (milkyway galaxy) లో ఓ అంచున ఉంది.ఎంతో సులభంగా దీనితో ప్రసార యంత్రాంగాన్ని నిర్మించుకోవచ్చు!విశ్వాంతర

రోదసిలో శక్తి ప్రసారాలు జరిగే రాజబాటలకు ఎంతో సమీపంలో ఈ సూర్యకుటుంబం ఉంది!

● ఇతర విశ్వాల ప్రతినిధులను ఈ భూమి మీదకు చేర్చే ప్రయత్నాలు త్వరితగతిన జరిగాయి.కొందరు దేవుళ్ళు జన్యుశాస్త్ర పరిజ్ఞానంలో పరిపూర్ణులు.అణువులను గుదిగ్రుచ్చి వాటిలో గుర్తుపట్టే వంశ సమాచారాన్నీ, ప్రకంపనా వేగాన్ని,విద్యుదావేశాలనూ నిక్షిప్తంగా క్రోడీకరించి ప్రాణుల్ని సృష్టించారు.ఇతర విశ్వాలలోని ఎన్నో నాగరికతల నుంచి జన్యు పరిజ్ఞానాంశాలు భూచరాలలో ప్రవేశపెట్టడం కోసం అందించబడ్డాయి.

●దేవుళ్ళు ఈ పరిజ్ఞానాన్ని పొందుపరుస్తూ మనుషులనూ,జంతువులనూ ఎంతో వైరుధ్యంతో ఉన్న అంశాలతో నిర్మించారు.జీవ పరిణామక్రమాన్ని అధ్యయనం చేస్తూ ఈ భూమిని ఓ కాంతి కేంద్రంగా, ఓ సమాచార కేంద్రంగా, ఓ సజీవ గ్రంధాలయంగా తీర్చిదిద్దారు.

●ఈ భూమిని సమాచార కేంద్రంగా మలిచిన వాళ్ళు కాంతి శరీరధారులు.చైతన్యమే వాళ్ల కాంతి.కాంతే సమాచారం. సమాచారాన్ని విభిన్న వేగ ప్రకంపనాలలో,జన్యువులలో పదిలం చేసే ప్రక్రియలకు వారు నాంది పలికారు.దేవుళ్ళు(మీ జన్యు నిర్మాతలు) మీకు అర్థమయ్యే కాలానికి అతీతులు!ఈ భూమి మీది కొన్ని లక్షల సంవత్సరాలు వారికి లెక్కలోకి కూడా రావు!

●మీ 12 ప్రోగుల DNA లో విశ్వచరిత్ర సమాచారం మొత్తం దాగి ఉంది.ఇది ఒక సజీవగ్రంథాలయం.ఈ సజీవ గ్రంథాలయం మీద అధికారాన్ని స్వంతం చేసుకోవడం కోసం ఎన్నో విశ్వాల వాళ్ళు ప్రయత్నాలు చేసి యుద్ధాలు కూడా చేసుకున్నారు!ఈ గ్రహాన్ని తమ అదుపులో ఉంచుకోవడానికి ఎందరో విశ్వాలవాళ్ళు యుద్ధాలు రోదసీ తలాలలో చేశారు. ఈ భూమికి స్వంతదారుడు ఎవడై ఉంటాడోననే ఆలోచనే మీకు ఎప్పుడూ కలగలేదా?

●ఇప్పుడు కాలాన్ని లెక్కించే పద్ధతి ప్రకారం సుమారు 3 లక్షల ఏళ్ళ క్రితం ఈ భూమి దురాక్రమణలకు గురి అయింది.కొందరు భూమిని ఆక్రమించుకున్నారు.అప్పటి భూవాసులను విజ్ఞానవంతులుగా ఉంచడానికి వీరు ఇష్టపడలేదు. జరుగుతున్నది ఏమిటో తెలియకుండా అజ్ఞానులుగానే అయోమయంతోనే మనుషులు ఉంటే వారి మీద ఆధిపత్యం సాగించటం సులభం.కొంతే ప్రజ్ఞానం, సమాచారం ఉండటం అనేది అయోమయం,అజ్ఞానం కనుక భూమి మీదకు వస్తున్న కాంతి సమాచార తరంగాలను అడ్డుకట్టి ఆపేశారు.భూమి ఆ విధంగా వారికి చేజిక్కింది.

●భూమిని ఆక్రమించుకున్న ఈ కొత్త సృష్టికర్తలు కూడా అశేష జన్యుపరిజ్ఞాన కోవిదులే!ప్రాణప్రతిష్ఠ చేయడం ఎలాగో వారికి తెలుసు!ఆ విద్యను వీరు రహస్యంగా దాచి ఉంచుకోవాలనుకున్నారు. జీవచైతన్యంలో ప్రాణాన్ని సృష్టించే పద్ధతి కూడా ఓ అంశం.ఓ నిర్ణీత విద్యుదయస్కాంత చైతన్యం ఆహారాన్ని అనంతంగా అందించే మూలాన్ని సృష్టిస్తుంది.

● భూమిని ఆక్రమించుకున్న దేవుళ్ళు మనిషి జన్యువును పునర్వ్యవస్థీకరించారు. ఆ విధంగా మానవులపై తమ శాసనాలను ప్రయోగించారు. ఈ భూమి మీద మొట్టమొదటగా నిర్మించబడిన మానవ జన్యువులలో 12 ప్రోగులు విభిన్న విశ్వాల వారి నుండి అందినవి ఉండేవి.3 లక్షల సంవత్సరాల క్రితం భూమిని ఆక్రమించుకున్న దేవుళ్ళు తమ ప్రయోగశాలలలో ఓ క్రొత్త మానవుడి నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.దాని ఫలితంగా ప్రస్తుతపు మెలి తిరిగిన 2 ప్రోగుల DNA (TWO STRANDED, DOUBLE-HELIX DNA) జన్యువు తయారై ప్రస్తుతపు మానవుడు భూమి మీద తయారై ఉన్నాడు.

●మీ 12 ప్రోగుల DNA లో మిగతా 10 ప్రోగులు కూడా మానవుడి జీవకణంలోనే దాగిఉన్నాయి. కానీ అవి ప్రస్తుతం పనిచేయడం లేదు.సమాచార ప్రసారణా వలయం లోంచి ఆ ప్రోగులను ఈ దేవుళ్ళు కత్తిరించి తగ్గించి వేశారు. మానవుడు వారి వశమైపోయాడు.

●భూ దురాక్రమణకు పాల్పడిన దేవుళ్ళు మీ జన్యు శస్త్రచ్ఛేదం తో మాత్రమే ఆగిపోకుండా,తీవ్ర ప్రకంపనాల ప్రహరిని కూడా భూమి చుట్టూ ప్రవేశపెట్టారు.విభిన్న విశ్వాల నుంచి భూమి వైపుకు ప్రసారమై వస్తున్న కాంతి సమాచారం ఈ ప్రహరీ ఉన్నందువల్ల భూమికి అందడం దుస్సాధ్యం అయింది.12 ప్రోగుల పురిగా ఉండాల్సిన జన్యువు ప్రస్తుతం జత ప్రోగుల రెండు చుట్ల జన్యువుగా తయారై,మిగతా 10 ప్రోగులూ తమ పనిని చేయలేకపోతున్నాయి కనుకా,కొత్త కాంతి భూమిని చేరిన వాటిని అందుకోవడానికి మానవ జన్యువులు సిద్ధంగా

లేవు.

●ఈ కథలో మీ పాత్ర కూడా ఉంది. *మీరు ఎవరో తెలుసా?మీరు ఆ 'కాంతి కుటుంబం' సభ్యులే!కాబట్టే ఈ పుస్తకాన్ని చడవగలుగుతున్నారు!మీలో కొందరికి ఇదంతా ఓ కల లాగా అనిపిస్తూ ఉండవచ్చు.మీకు తెలిసిన విషయాలే ప్రస్తుతం మీకు గుర్తు చేయబడుతున్నాయి.

●భూమి ప్రణాళికను మొట్టమొదట చేసిన ప్రాథమిక సృష్టికర్తలు భూమిని చేజార్చుకోవాలని అనుకోవడం లేదు.అందుకే వారు కాంతి శరీరధారులను సంప్రదించి భూమి మీద జన్మించమనీ, మళ్ళీ భూమిని వెలుగుతో నింపమనీ అభ్యర్థించారు.ఆ కార్యక్రమం ప్రారంభమైంది.

●మీ స్వభావలే ఆహారాలు.కొందరికి ప్రేమే ఆహారం.భూమి యొక్క ప్రాథమిక సృష్టికర్తలు ప్రస్తుతం మనిషి ప్రకంపనాలను పరివర్తించి వారిని ప్రేమైక జీవులుగా చేయాలని సంకల్పిస్తున్నారు.ప్రస్తుతపు భూదురాక్రమణ దారుల స్వభావాలకు ఆహారాలుగా ఉన్న భయం,దిగులు,అయోమయం,ఆకలి,నిరాశ లు తొలగింపబడాలి.

●మీ 12 జన్యుప్రోగుల ప్రేరితాలే మీ శరీరంలోను మరియు శరీరం పైన ఉన్న శక్తి కేంద్రాలు - చక్రాలు.7 చక్రాలు మీ శరీరంలో ఉన్నాయి!మిగతా 5 చక్రాలు శరీరం పైన ఉన్నాయి.

●సూర్యకుటుంబంలోని 9 గ్రహాలకు మొదటి 9 చక్రాలు అనుసంధింపబడి ఉంటాయి.10 వ చక్రం సూర్యకుటుంబం యావత్తూ తోనూ,11 వ చక్రం మీ పాలపుంత విశ్వంతోనూ,12 వ చక్రం బ్రహ్మాండంలోని మిగతా అన్ని విశ్వాలతోనూ అనుసంధింపబడి ఉంటాయి.మీ శరీరపు జన్యువుల్లో 12 ప్రోగులూ కాంతివంతమై,జ్ఞానవంతమై మిమ్మల్ని సమర్థవంతులుగా ఉంచుతూ అన్ని విశ్వాల పరిజ్ఞానమూ మీలోకి అందుతూ,మీ నుంచి జ్ఞానము యావత్తూ విశ్వాలకి అందేలా ఉంటాయి.

★ Chapter -- 3 ★

★ మీ దేవుళ్ళు ఎవరు?★

●అనేక యుగాల క్రితం భూమి అన్నది కొత్త జీవజాలాలను సృష్టించాలనుకుంటున్న బుద్ధి జీవుల్లోని ఓ ఊహ మాత్రమే.ఈ పాలపుంత విశ్వాంతరంలో సృష్టిని వీరు ప్రభావితం చేశారు.వాళ్ళనే మీరు దేవుళ్ళు అని అనుకుంటున్నారు.వాస్తవంలో ప్రాథమిక సృష్టికర్తకు ఎంతో దూరంలో ఉన్న కాంతి దేహ శక్తులు వీరు.

●ఇప్పటివరకు ఎవ్వరమూ ప్రాథమిక సృష్టికర్తను సమీపించలేకపోయాం.ఆ తీవ్రతను అందుకునే సామర్థ్యం మనకు ఇంకా రాలేదు.ఆయనను దర్శించడం, ఆయన తీవ్రతను అందుకోవడం ఇవే మన ప్రగాఢ ఆశయాలు. దీనికోసమే మన సర్వప్రయత్నాలు సాగుతున్నాయి.

●ప్రాథమిక సృష్టికర్త సైతం ఇంకా ఎంతో గొప్ప సృష్టిలో ఓ భాగం మాత్రమే!ప్రాథమిక సృష్టికర్త ఆత్మాన్వేషణను నిరంతరం చేస్తూ ఎరుకతో జీవిస్తున్నాడు. ఎరుకే చైతన్యం;చైతన్యాన్ని ఎవరు సృష్టించలేదు.అది తనంతట తానే జన్మించింది.చైతన్యం అంటే తెలుసుకుంటూ ఉండడం.ఆ ఎరుకలోనే మీరు ప్రాథమిక సృష్టికర్తకు చేరువ అవుతున్నారు.

●అనంత విశ్వాలలో ఎన్నో అంతస్థుల వ్యవస్థలు ఉన్నాయి.కొన్ని విశ్వాలు మీ కాలచట్రంలోకి రావు.మీ సంవత్సరం మరొక విశ్వంలో ఓ రోజులో ఓ చిన్ని భాగం మాత్రమే కావొచ్చు.

●ఓ నిర్దిష్టమైన లక్ష్యంతో ప్రస్తుతం మీరు భూమిపైకి వచ్చి ఉన్నారు.మానవ జన్యువును సంక్షిప్తీకరించిన మీ

సృష్టికర్తలైన దేవుళ్ళు కూడా భూమి మీదికి మళ్ళీ రావడం ప్రారంభించారు. కొందరు ఇప్పటికే ఇక్కడికి చేరుకుని ఉన్నారు.

●మీరు దేవుళ్లుగా ఊహించుకుంటున్న వారందరూ ఈ భూమి మీద నేర్చుకోవడానికి వచ్చినవాళ్ళే. ఎందరు దేవుళ్ళు ఇక్కడే పరిపూర్ణలయ్యారు. మరెందరో దేవుళ్ళు ఉత్పాతాల్ని సృష్టించే తప్పులనే చేశారు.ప్రకృతిని శాసించగలిగిన వాళ్ళనే మీరు దేవుళ్ళుగా ఊహించుకుంటున్నారు!

●మనుష్యులుగా ఇతర పరిధులలో ఏక కాలంలో జీవించగలుగుతున్న దేవుళ్ళకు కావాలనుకున్నప్పుడు ఈ 3 పరిధుల భూమి మీద భౌతిక శరీరాన్ని ధరించగలిగే సామర్థ్యం ఉంది.కొందరు దేవుళ్ళు భూమిని ప్రశాంత ప్రకంపనాలతో ఉంచితే, మరి కొంతమంది దేవుళ్ళు భయభక్తుల ప్రకంపనాలతో తమను తామే పోషించుకుంటున్నారు. కొందరు దేవుళ్ళకు జీవితం మీద గౌరవం ఉంది. మరి కొందరు దేవుళ్ళకు ఇక్కడి జీవితం మీద చిన్నచూపు ఉంటోంది.

●ఏ నిజమైన దేవుడూ తన స్వంత ఉనికితో ఈ భూమి మీదకు ఎప్పుడూ రాలేదు.ఆ నిజమైన దేవుడు అనేబడేవాడు నిజంగా అన్నింటిలోనూ ఉన్నాడు.మీరు ఇప్పటివరకు ఊహిస్తున్నది చిల్లర దేవుళ్ళనే!వాళ్ళనే మీరు నిజం దేవుళ్ళని భ్రమించి వారు కోరుకున్న విధంగానే భయభక్తులతో ప్రార్థిస్తూ ఉన్నారు.మిమ్మల్ని అయోమయంలో పడవేయడమే ఈ చిల్లర దేవుళ్ళ సంకల్పం.

●ఆ చిల్లర దేవుళ్ళ దురాక్రమణకు ముందు మీకు ఎన్నో గొప్ప సామర్థ్యాలు ఉండేవి!తొలి మానవుడు బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఉండేవాడు. దేవుళ్ళలాగే నటిస్తున్నవారు భూమి మీద మానవుడి జన్యువును సంక్షిప్తం చేసి వారి సామర్థ్యాలను తగ్గించేశారు.ప్రస్తుతం భూమి మీదకి వస్తున్న విశ్వశక్తి మీ జన్యువును. మళ్ళీ పూర్తిగా పునరుజ్జీవింపజేసే ప్రయత్నాలను చేస్తుంది.

●చిల్లర దేవుళ్ళకు వారి సృష్టి మీద గౌరవం లేదు.వాళ్ళ స్వార్థ ప్రయోజనాల కోసమే వాళ్ళు మానవత్వాన్ని వాడుకుంటున్నారు. అందువల్ల ఈ దేవుళ్ళను 'దేవుళ్ళ సమాఖ్య' లో నుంచి బహిష్కరించాలనే నిర్ణయం తీసుకోబడింది.3 లక్షల సంవత్సరాల క్రితం జరిగిన యుద్ధాల్లో ఈ దేవుళ్ళు ఈ భూమిని దక్కించుకున్నారు.ఈ యుద్ధ వర్ణనలు మీ పురాణాలలో అక్కడక్కడ కనిపిస్తాయి.ప్రాథమిక సృష్టికర్త యొక్క ఇక్కడి విశ్వాలలో అన్ని విషయాలు సమ్మతించబడుతాయి. అందువల్ల మాత్రమే ఎన్నో పాఠాలు నేర్చుకోవడం సంభవం అవుతుంది.

●భూమి ప్రణాళికను తారుమారు చేసి వేసిన ఈ జీవులు ఎవరు? వీళ్ళనే మేం "నల్లచొక్కాల వాళ్ళు (Dark - T - Shirts)" అంటూ ఉంటాం. ఈ చీకటి జీవుల్ని గురించి మాట్లాడేటప్పుడు కాస్త జాలి చూపించండి!వాళ్ళను దుష్టశక్తులని నిందించకండి!కేవలం వాళ్లను సరైన అవగాహన లేని వాళ్ళని,అందువల్లే సరైన అవగాహన లేని విశ్వాలనే వాళ్ళు సృష్టిస్తూన్నారనే అర్థం చేసుకోండి.

●భయంతో,సృష్టిమీద గౌరవలేమితో పరాన్న భుక్కులుగా జీవిస్తున్న ఈ జీవులను ఏమనాలి?సరీసృపాలు(నేలపై ప్రాకే జంతువులు) వీళ్ళు. ఈ రోదసీ జీవులు సగం మానవ,సగం సరీసృప జాతులకు చెందినవారు. వీళ్ళను మేం లిజ్జీలు అంటాం!

●ప్లైడియన్లమైన మా సృష్టి దేవుళ్ళు సగం పక్షిలాగా సగం సరీసృపంలాగా ఉంటారు.ఈజిప్టు నాగరికతను మీరు దర్శిస్తే అక్కడ పక్షుల పాముల బొమ్మలు మీకు కనిపిస్తాయి.కొంతకాలం పక్షులూ, పాములూ కలిసే పనిచేసాయి. తర్వాత వాటి మధ్య పోరాటాలు జరిగాయి.

●సృష్టికర్తలైన దేవుళ్ళు కూడా తమ సృష్టిలోని మిమ్మల్నే,నిశితంగా గమనిస్తూ జీవితాన్ని సరిగ్గా జీవించటం ఎలాగో సరైన తల్లిదండ్రులుగా ఉండడం ఎలాగో నేర్చుకుంటారు.మీ అనుభవాలనుంచే దేవుళ్ళు నేర్చుకుంటారు!భావోద్రేకాల్లో ఎంతో సంపద,ఐశ్వర్యం ఉందనే పరమ రహస్యాన్ని ఈ దేవుళ్ళు మీకు తెలియకుండా ఉంచారు.మీ ఉద్రేకాలే మిమ్మల్ని మీ ఆధ్యాత్మిక శరీరంతో అనుసంధిస్తాయి.

●లిజ్జీలు(నల్ల చొక్కావాళ్ళు) ఈ భూమి మీద భయప్రకంపనాలను విపరీతంగా పెంచి ప్రసారం చేసే యంత్రాంగాలను రోదసిలో నిర్మించుకున్నారు.ఆ సంకేతాల శక్తి వాళ్ళకు అందుతూ ఏ విధంగానో వాళ్ళను పోషిస్తున్నాయి.

●ఓ గ్రహాన్ని మీరు చేరుకోవాలంటే దాన్ని చేరే ద్వారం లేక బాట మీకు తెలిసి ఉండాలి.ఉదాహరణకు,గురు గ్రహాన్ని(Jupiter) కే మీరు వెళ్ళాలని అనుకున్నారనుకుందాం. దాని సమయ వ్యవస్థలో ఉన్న ద్వారం గురించి మీకు తెలియకపోతే మీరు గ్రహం మీదకి దిగినా అక్కడ అంతా నిర్జీవంగా,నిర్మానుశ్యంగా కనిపిస్తుంది.సమయ వ్యవస్థలో ఉన్న ద్వారం లోంచి మీరు గ్రహం మీదకు వెళ్లగలిగితేనే అక్కడి జీవజాలం మీకు కనిపిస్తుంది. సమయ వ్యవస్థలోని ద్వారాలు సమయబాటలనూ, బహుముఖ పరిధి అనుభవాలను దర్శించే ప్రదేశాలనూ మీకు అందిస్తాయి.

●ఈ భూ గ్రహానికి ఎన్నో సమయ ద్వారాలున్నాయి.వీటిని ఉపయోగించుకుని ఎన్నో రకాల జీవజాలాలు భూమి మీదకు వచ్చాయి.రోదసీ నుంచి ఎందరో సృష్టి చేసే దేవుళ్ళు భూమి మీదకి వచ్చారు.ఇప్పటి పోరాటాలకు కారణమైన ఓ పెద్ద సమయద్వారం మధ్య ప్రాచ్యంలో ఉంది.దీని వ్యాసార్థం సుమారు వేయి మైళ్ళు.అందువల్లే ఇక్కడ ఎన్నో కార్యాలు జరుగుతున్నాయి.ఈ ద్వారాన్నే లీజ్జీలు ఉపయోగించుకున్నారు.

● దేనిని చెడుగా ముద్రవేయకండి!వాటిని చెడు అనుకుంటే కొన్ని వాస్తవాలను మీరు నేర్చుకోలేరు!

●గత 3 లక్షల సంవత్సరాలలో లిజ్జీలు తమ సృష్టికర్తలనే మరిచిపోయారు!తమ దేవుళ్లనే మరిచిపోయారు.మళ్ళీ భూమిని అక్రమించుకోవడానికి వాళ్ళు వస్తున్నారు.ఈ గ్రహం మీద వారి అదుపు తప్పి పోతుంది.అందువల్ల మధ్య ప్రాచ్యంలోని తమ సమయ ద్వారం గుండా మళ్ళీ భూతలం క్రింద నున్న తమ శిబిరాలలో సర్దుకుని భయాన్నీ, అయోమయాన్నీ, భూమి మీద సృష్టించే ప్రయత్నాలను లిజ్జిలు మళ్ళీ చేస్తున్నారు.మంచి చెడు లనే ద్వంద్వాల్లో మీరు ఇరుక్కోకండి.

★Chapter -- 4 ★

★ స్వంతంత్ర సంకల్పసీమ జ్ఞాపకాలు ★

● మీరు చేయాల్సిన మొదటి పని మిమ్మల్ని మీరే తెలుసుకోవడం.

●మీ నాల్గోవ,ఐదోవ చక్రాల మధ్య భాగంలో థైమస్ గ్రంథి వద్ద మరో చక్రం మీలో విచ్చుకుంటుంది.దీని వల్లే మీ నాడిమండల వ్యవస్థ మొత్తం జాగృతమై జ్ఞాన ప్రవాహాలు జరుగుతాయి.

●కాంతి అన్నది సమాచారాన్ని అందిస్తుంది.అంధకారం అన్నది సమాచారాన్ని ఆపేస్తుంది.కాంతే జ్ఞానం - అంధకారమే అజ్ఞానం. చీకటి ,కాంతీ రెండూ ప్రాథమిక సృష్టికర్త నుండే వచ్చాయి.

●ఈ సృష్టి చేసే దేవుళ్ళు ఎవరు?"వాళ్ళతో పోరాడిన దేవుళ్ళు ఎవరు?మిమ్మల్ని ఆక్రమించుకున్న దేవుళ్ళు ఎవరు?ఈ ప్రశ్నలకు సమాధానాలను మీ అంతరంగం నుండే,మీ జ్ఞాపకాలలోంచే మీరు రాబట్టాలి.

●సృష్టి కార్యాన్ని చెయ్యడానికి ఆధ్యాత్మిక పరిజ్ఞానం విధిగా ఉండనక్కర్లేదు!ఆధ్యాత్మికత ఏ మాత్రం లేకపోయినా ఎంతో అభివృద్ధి చెందిన మనుషులు ఈ భూమి మీద ఉన్నట్టే ఇతర విశ్వాల్లోనూ ఏ మాత్రం ఆత్మజ్ఞానం లేని ఎంతో గొప్ప బలవంతులైన రారాజులు ఉన్నారు.

●మీ అంతఃప్రేరణతో,ధైర్యంతో మీరు ముందుకు సాగినప్పుడే మీ పరిస్థితులు పూర్తిగా మారుతాయి.వాస్తవంలో ఇప్పుడు కూడా మీ అంతఃప్రేరణలు సజీవ ప్రకంపనాలై ఎన్నో విశ్వాలలో ఎందరినో ప్రభావితుల్ని చేస్తున్నాయి. ప్రకంపనాలను గ్రహిస్తూ, ప్రసరిస్తున్న విషయం మీకు తెలియడం లేదు!మీరెంత బలవంతులో మీకర్థం కావడం లేదు!

● కొందరిని మంచివాళ్ళనీ, కొందరు చెడ్డవాళ్ళనీ మీరు ఊహించుకుని అభిప్రాయాలను సృష్టించుకుంటున్నారు.

●ఈ కాంతి కుంటుంబంలో నేను ఇక ఉండను;బయటికి వెళ్లిపోతాను అని మీలో కొందరు అనుకోవచ్చు.కానీ అది సాధ్యపడే పని కాదు.కాంతి శరీరంలోకి వచ్చిందంటే ఎప్పటికీ అది అలాగే ఉంటుంది.

● కాంతి శరీరధారులమైన మేం ఎప్పుడూ మీతోనే ఉంటాం.కానీ సత్యాన్ని స్వీకరించాల్సిన బాధ్యత మీదే.

● కఠోర పరిశ్రమతో సాధ్యపడే వెయ్యిపుటల సంపుటి పరిజ్ఞానం అయిదు సెకన్ల పరమానందంలో మీకు సంప్రాప్తిస్తుంది.

★ Chapter -- 5 ★

★ కాంతి శృతి ధారులు ★

● అస్తవ్యస్తంగా తయారయిన భూమి వ్యవస్థను పూర్వ వైభవంతో పునరుద్ధరించడానికి మీ సృష్టికర్తలు పూనుకున్నారు.ఆ మహత్కార్యం కోసమే మీ లాంటి లక్షలాది మందిని భూమి మీద జన్మించే అవకాశాన్ని ఇచ్చారు. *అందుకు సరిపడే జన్యు సామర్థ్యం ఉన్న,సంపూర్ణ పరిణితి సంభవించగల కాంతి శృతిని కలిగి ఉన్న శరీరాధారులనే మీ తల్లిదండ్రులుగా నిర్ణయించుకుని మీరు జన్మించి ఉన్నారు.

● జన్మించకముందే జన్యు పరిణితిని ప్రేరేపించే ప్రత్యేక సంఘటనలనూ, ప్రత్యేక పరిస్థితులనూ మీరు సృష్టించుకున్నారు. కానీ పుట్టిన తర్వాత ఆ విషయాలను మరిచిపోయారు.

●మీ ఇతర జన్మలలో!మహా సంక్లిష్ట సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని విజయులవ్వడానికి ధృడ నిర్ణయాన్ని తీసుకునే ప్రస్తుతం మీరు ఈ జన్మలోకి వచ్చారు.కాంతి శరీరాధారులుగా ఆ సామర్థ్యం మీకు ఉంది.ఏ రాత్రిపూటో నిద్రలోంచి మేల్కొని మీ జన్యు పునరుద్ధరణ జరుగుతున్న విషయాన్ని మీరు బహుశా గుర్తించవచ్చు.

●నేటి జన్యు శాస్త్రవేత్తలు మీ జన్యువులో సమాచారం ఉన్నా ప్రసరణా వలయంలో లేని ప్రోగులెన్నో ఉన్నాయని తెలుసుకుని ఉన్నారు.వాళ్ళు దాన్ని వృధా జన్యువులని అంటున్నారు!అలా వృథాగా నిర్జీవంగా పడి ఉన్న జన్యు ప్రోగులన్ని మళ్ళీ ఇప్పుడు జాగృతం కాబోతున్నాయి!ప్రాణవాయువు జన్యువును ఉత్తేజితం చేస్తుంది.

●మీ జన్యువులోని 12 ప్రోగులూ ఉత్తేజితం అయి సమాచార వలయంలోకి చేరుకున్నప్పుడు మీరు పరిపూర్ణులై విశ్వంలోని 4 వ పరిధిలో కూడా జాగృతం అవుతారు.4 పరిధుల్లోనూ జీవిస్తారు.వృథా జన్యువు ఉత్తేజితమైన వెంటనే మీ కంటిచూపు సామర్థ్యం పెరగటమూ, మీ చెవి శబ్ద గ్రహణ సామర్థ్యం పెరగటమూ, అయుర్వృద్ధి వంటివి జరుగుతాయి.

●ఇప్పటి జన్యుశాస్త్రవేత్తలు ఈ త్వరిత జన్యు పరిణామాన్ని ఓ వ్యాధిగా ఊహిస్తూ,జన్యు పరిశోధన సాగించడానికి ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొస్తున్నారు.కొన్ని కోట్ల డాలర్లను ఖర్చు చేస్తున్నారు. వాళ్ళు ఊహించే విధంగా ఇది వ్యాధి కాదు!సహజ జన్యు పరిణితే ప్రస్తుతం జరుగుతుంది.ఈ పరిణామ చర్య ఎక్కువగా మీరు నిద్రిస్తున్న సమయాల్లోనే తీవ్రగతిలో సాగుతూ ఉంటుంది!

●రోదసీ నుంచి వస్తున్న విశ్వశక్తి మీ శరీరంలోకి ఆకర్షింపబడి మీ జన్యువు లోని సమాచారపు ప్రోగులన్ని ఉద్దీపితం అవుతాయి.

●మానవులలో కొందరు 12 చక్రాలనూ అధిగమించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.కానీ సాధారణంగా మానవుడి ప్రజ్ఞ 12 చక్రాలనూ అధిగమించగల తీవ్రతను సంతరించుకోదు.

● భౌతిక శాస్త్ర జ్ఞానాల కన్నా ఎంతో గొప్ప జ్ఞానం మరొకటి ఉందని తెలుసుకోవడమే ఆత్మజ్ఞానం.

●మీ 7 చక్రాలనూ అందుకోవడానికి మీరు అనుమతించుకోగలిగితే ఆ 7 చక్రాలనూ మీరు తడిమి చేత్తో ముట్టుకుని కూడా చూడవచ్చు.

● మొత్తం 12 చక్రాలలో,మొదటి 3 చక్రాలు సజీవంగా ఉండడానికి,లైంగికానికి,జ్ఞానేంద్రియాల అవగాహనకూ సంబంధించినవి.4 వ చక్రం హృదయ చక్రం కరుణకూ,సర్వస్వ స్వీకారానికీ సంబంధించినది.5 వ చక్రం సంభాషణకు సంబంధించినది.6 వ చక్రం మూడో కన్నుకు జ్ఞాననేత్రానికి సంబంధించినది.7 వ చక్రం శిరోపరిభాగానికి సంబంధించినది.భౌతిక సంబంధాలను ఇది అధిగమించిన స్థాయిలో ఉంటుంది.మిగిలిన ఐదు చక్రాల్లోకి మీరు చేరుకున్నప్పుడు వాస్తవంలో ఉన్నాయా లేవా అనిపించే విషయాలను వ్యక్తీకరించడానికి ఎంతో పరిశ్రమించాల్సిన పరిస్థితి నెలకొని ఉంటుంది.

● 8 వ చక్రం మీ వాస్తవ ఉనికికి అతి సమీపంలోనే మీ శిరస్సుకు 12 అంగుళాల దూరంలో కాకపోతే మరికాస్త దూరంలో ఉంటుంది.9 వ చక్రం కూడా శరీరానికి సమీపంలోనే,కొద్ది అడుగుల దూరంలో ఉంటుంది.9 జన్యుప్రోగులు సమాచార వలయంలో సజీవం కాగానే ఈ 9 వ చక్రం ఈ పర్యావరణాన్ని ఆక్రమించి 'భూ చక్రం' గా పిలువబడుతూ,సమాచార వ్యవస్థ ఆవరణగా ఉంటుంది.

● 10, 11, 12 చక్రాలు మరింత దూరాల్లో ఉంటాయి.10 వ చక్రంతో అనుసంధింపబడినప్పుడు అది సౌరకుటుంబంతో సమాచార ప్రసార,గ్రాహక సామర్థ్యాలను పొంది ఉంటుంది.11 వ చక్రం మీ విశ్వాన్నంతా ఆక్రమించి ఉంటుంది.12 వ చక్రం మీ విశ్వానికి ఆవల ఉంది బ్రహ్మాండంలో ఓ దిశ ప్రదేశంతో అనుసంధింపబడి ఉంటుంది.

● మీ శరీరంలో స్వీయచక్రాలలాగే మీ శరీరం బయట ఉన్న చక్రాలు కూడా సమాచార గ్రాహక,ప్రసార కేంద్రాలే.వీటినుంచీ మీకు సమాచారం అందుతూ ఉంటుంది. మీరు స్వంతగా ఎప్పుడు, ఎక్కడ,ఏ పనిని ఎలా చేయాలో ప్రణాళికలను నిర్ణయించుకునే ఈ భూమి మీదకి వచ్చారు.పట్టుదలతో ప్రయత్నించడమే మీ ప్రస్తుత కర్తవ్యం.

● మీలో కొందరు తమ బాల్యంలో ఇతర గ్రహవాసులతో గడిపిన జ్ఞాపకాలను మళ్ళీ ప్రస్తుతం గుర్తు చేసుకోగలుగుతారు.ఏకకాలంలో విభిన్న వాస్తవాలలో ఉంటున్న మీ విభిన్న జీవితాలు మీకు స్ఫురణకు వస్తాయి - ముఖ్యంగా భూమి మీద మీ మొదటి 12 సంవత్సరాలలోని వివిధ వాస్తవాల్లో మీరు చరించిన అనుభవాలు.

◆ నా స్వభావం ఇంతే' అనే సంకుచిత పరిధిలో మీరు ఉండిపోకూడదు.

★ Chapter -- 6★

★ చరిత్ర పునర్దర్శనం ★

●మానవ జన్యువులో సంపూర్ణ విశ్వచరిత్ర దాగి ఉంది. విశ్వచరిత్రను పొందుపరుచుకున్న ఓ మహాగ్రంథాలయం అది.మీ జీవకణంలో ఉన్న కోట్లాది కాంతి సమాచార నిక్షిప్త సూక్ష్మ జలతారు కేసరాలతో నిర్మితమై ఉన్న జన్యుప్రోగులకు ప్రతిరూపంతో మీ బాహ్యంలో కూడా కాంతి సమాచార ప్రోగులు ఉంటాయి.మీ జీవిత చరిత్రలన్నీ ఈ కాంతికణాలలో నిక్షిప్తమై ఉన్నాయి.ఈ కాంతి సమాచారాలు ఇప్పటివరకూ నల్లచొక్కాలవాళ్ళు భూమి చుట్టూ సృష్టించిన కాలుష్యం వల్ల భువాతావరణం లోనికి రాలేకపోయాయి.

●చెల్లాచెదురుగా విసిరిపారేయబడిన పుస్తకాల కుప్పలున్న గ్రంథాలయం లాగా ప్రస్తుతపు మీ జన్యు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.మీకు కావలసిన సమాచారం తక్షణం లభించే అవకాశం ఏ మాత్రం ఇప్పుడు లేదు.మీ జన్యువులోని అస్తవ్యస్తపు సమాచారాన్ని విశ్లేషించే ఏ ఉపాయం ప్రస్తుతం మీ దగ్గర లేదు కనుక ఆ సమాచారం తనంత తానే ప్రకటించుకునే చర్య జరుగుతుంది. ఆ సమాచారాన్ని అందుకోవడం మీ జన్మహక్కు!దాన్ని స్వీకరించిన మీకు మీరు ఎవరో అవగతమవుతుంది.

● మీ జన్యుప్రోగుల పునర్ నిర్మాణం పరిపూర్ణం కాగానే జ్ఞాపకాలన్నీ మీ చైతన్యంలో పెల్లుబుకుతాయి!మీ నాడీమండల వ్యవస్థ పరిపూర్ణమవుతుంది.కాంతి సమాచారాన్ని స్వీకరించే సామర్థ్యం మీకు అబ్బుతుంది.

● మీ జన్యువులోకి ప్రవేశించగలుగుతే ఎన్నో వాస్తవాలలోకి మీరు సునాయాసంగా చేరుకోగలరు.ఇతర ఏ పుస్తకాలనూ, ఏ చిత్రమాలికలనూ,మీరు అధ్యయనం చేయనక్కర లేదు.మరి ఏ సందేశాలను మీరు

విననక్కరలేదు.

●12 చక్రాలతోనూ మీరు అనుసంధింపబడినప్పుడు - మీ శరీరంలోని 7 చక్రాలూ, మీ శరీరం బయట ఉన్న 5 చక్రాలూ - విశ్వంలోని 12 సమాచార కేంద్రాలతో సమీకరించి జ్ఞానాన్ని స్వీకరించగలుగుతారు.దాన్ని విశ్లేషించగలుగుతారు,ఆ పరిజ్ఞానముతో మీ మెదడు పరిపూర్ణమై,అత్యంత సామర్ధ్యంతో, అతి తీవ్ర వేగంతో పని చేస్తుంది. బయటి 5 చక్రాలూ విశ్వశక్తిని సమికరిస్తూ భూమి వైపుకు ఆ శక్తులను కేంద్రీకరిస్తాయి.

●భూమి మీద ఉభయ చరాలు తిరిగే సమయాల్లో ముఖ్యంగా డైనోసార్లు భూమి మీద తిరిగే కాలంలో ఎన్నో జీవజాలాలు సహజీవనం చేశాయి.ఆ డైనోసార్లు భూమికి రక్షకులుగా ఉండేవి.ఈ భూమి మీద కొన్ని శక్తులు సమాచారాన్ని జాగ్రత్త చేసేవి.అనేక లక్షల సంత్సరాలు ఇలాగే గడిచాయి.

●ప్రస్తుతం మీ పరిజ్ఞానం అంతా 12 అనే సంఖ్యతోనే అనుసంధింపబడి ఉంది.ఈ 12 అనే సంఖ్య సమాచారాన్ని విశ్లేషించడానికి సహకరించే ఓ సమీకరణం మాత్రమే. తర్కానికీ, హేతువాదానికీ అందని ఎన్నో విషయాలు మీ జన్యుప్రోగులు 12 జాగృతం అయినప్పుడు అద్భుతంగా మీ అవగాహన లోకి వస్తాయి.అనేక వర్గాల వారు నిర్ణయించి క్రోడీకరించుకున్న సమాచార వ్యవస్థ స్వరూపం 12 అంకెతో సమికరింపబడుతుంది.

●12 సంఖ్య వాడుకలో ఉన్నా అది మీ సహజ సంఖ్య కాదు.మీకు సరిగ్గా అమరే సంఖ్య 13.సంవత్సరంలో మీ చంద్రుడు ఎన్నిసార్లు పౌర్ణమిలో ఉంటాడు?13 సార్లు!భవిష్యత్తులో 13 సంఖ్యనే ఆచరణలోకి వస్తుంది. కాలాన్ని అధిగమించే సామర్థ్యం మీలో ఏర్పడగానే 13 అంకె సాంకేతిక పరిమాణంగా తయారవుతుంది.13 అంకె తర్కాన్ని,విధింపబడి ఉన్న వ్యవస్థనూ అధిగమిస్తుంది.

●కాంతిశరీర ధారులైన మీరు ఈ భూమి మీదకు ప్రస్తుతం ప్రాథమిక సృష్టికర్తల నుంచి శక్తిని గ్రహించడం కోసమే వచ్చారు.ఎంతో ముఖ్యంగా స్వీకరించాల్సిన ఈ జ్ఞానం ఏమిటి?ఆ జ్ఞానం క్రిమికీటకాలలో, పుష్పాలలో, పందులలో, గాడిద తోకలలో,కుందేళ్ల చెవులలో రహస్యంగా క్రోడీకరింపబడి ఉంది.ఆ జ్ఞానం మీ 12 గ్రంథాలయాలలో ఉంది,మీరు శోధించి తెలుసుకోవాలి.

●ఒకేసారి పరిపూర్ణ పరిజ్ఞానాన్ని అందుకోగల వీలు ఈ గ్రంథాలయంలో ఉండదు.ఈ గ్రంథాలయ వ్యవస్థలో జ్ఞానాన్ని ఒక్కో మెట్టూ క్రమ క్రమంగా ఎక్కాలి. అదొక్కటే మార్గం.

●కాలవ్యవస్థలో నిరంకుశత్వం నెలకొని ఉండడంవల్ల సమయ సంరక్షణ శక్తులైన వారు ఆ సమాచారాన్ని దుచ్చింతులకు అందకుండా ఉంచడానికే ఈ గ్రంథాలయాలను రూపొందించి వాటిని విభిన్న ప్రపంచాలలో ఏర్పరచారు.

●ఆ గ్రంథాలయాల్లో ప్రవేశార్హత మానవ శరీరధారులకు మాత్రమే ఉంది!మానవుడు తన స్థాయి పరిణితితో సాధ్యపడే పరిజ్ఞానాన్నే, సమాచారాన్నే స్వీకరించగలుగుతాడు.

●సృష్టిలో కామానికి ఉన్న పాత్రను గురించి మీరు తెలుసుకునే రోజు వస్తుంది!కామాన్ని ప్రీతితో స్వీకరించగలిగిననాడే దాన్ని సవ్యంగా వ్యక్తపరచడాన్ని మీరు నేర్చుకోగలుగుతారు!

●కామాన్ని మీరు దుర్వినియోగం చెయ్యకూడదు. స్వచ్ఛా ప్రవృత్తిలో కామాన్ని సాగించకూడదు.మీరు ఎవరి కామ ప్రవృత్తికీ లోబడకూడదు.మనుష్యులు నిజాయితీగా ఉంటున్నారా,త్రికరణ శుద్ధితో ఉంటున్నారా,కేవలం మిమ్మల్ని పొగుడుతున్నారా - అనే విషయాలను మీరు గమనించి చూడాలి.

● ఇతరులతో శారీరక సంబంధాలను మీరు సంకల్పించినప్పుడు ఎదుటివారు మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకోండి. వివాహాలు చేసుకోవడం ముఖ్యం కాదు!నిజంగా ప్రేమించడమే ముఖ్యం!.మీరు ప్రేమిస్తున్న వారు సరైన వారా కాదా అన్నదే ముఖ్యం!

●సరైన జంటలకు సరైన సమాచారమే అందుతుంది.ఆ సమాచారం ఆ జంటలో ఇద్దరికీ పనికి వస్తుంది.మేం భోదిస్తున్నంతగా మిమ్మల్ని మేం భయపెట్టడం లేదు!తమ బల సామర్థ్యాన్ని అర్థం చేసుకోకుండా ప్రేమలో

పడిపోయే వారు పడబోయే అవస్థలను మీరే దర్శిస్తారు.

● కామంతో వెర్రిపోకడలు పోకండి!కామవికారాలతో ప్రవర్తిస్తే వ్యర్థమైన శక్తులే శరీరంలోకి వస్తాయి.కాబట్టి సరైన ప్రేమ ప్రకంపనాలను మాత్రమే స్వీకరించి సరియైన స్వభావాలనే నిర్మించుకోండి.

★ Chapter -- 7 ★

★ 7)బహు పరిమాణాల్లో సామర్థ్యం ★

●మీ సామర్థ్యాన్ని మీరు సరిగ్గా వినియోగించుకోలేకపోతున్నారు.ఎందరో మానవులు తమ శక్తిలో కేవలం3,4 శాతాన్ని మాత్రమే ఉపయోగించుకోగలుగుతున్నారు.కొంత పరిణితిని సాధించుకున్నవారు కూడా 12,15 శాతం శక్తిని మాత్రమే వినియోగించుకోగలుగుతున్నారు.మిగతా 80,90 శాతం శక్తి ఏమవుతుంది?ఆ శక్తి ఇప్పుడు జాగృతం కాబోతుంది!మీ అంతఃస్సంఘర్షణలు అంతం కాబోతున్నాయి!మీ సామర్థ్యాలకు మీరే విధించుకున్న హద్దులన్నీ తొలగిపోబోతున్నాయి!

● ఆలోచన అన్నది మాత్రమే ఉంది!ఆలోచన అన్నది మాత్రమే సృష్టి చేస్తుంది.అత్యంత సామర్థ్యంతో,శీఘ్రగతిలో అభివృద్ధిని సాధించుకునే మీరు ఆ ఆలోచనలనే చేయాలి.మీకు నమ్మకం కలుగాకపోతే - నమ్మకం కూడా ఓ ఆలోచనే కనుక మీ అపనమ్మకమే సృష్టించబడి నిజమవుతుంది.

●మానవుడి జీవితం అతడి శరీరానికీ, ఆరాకూ, కాంతిదేహాలకే పరిమితం కాదు;ఏకకాలంలో విభిన్న పరిధుల విశ్వాలలో మానవుడు జీవించగలుగుతాడు!

●బహుముఖ పరిధుల జీవితాల్లో ఆత్మచైతన్యం సాధ్యం కాగల యుగం ఇది!ఒక చోట్లో మాయమై,మరో చోటులో ప్రత్యేక్షం కాగల సామర్థ్యం మానవుడికి వస్తుంది. ప్రస్తుతపు 3 పరిమాణాల జగత్తులోంచి అధిగమించి 4 పరిమాణాల జగత్తులోకి కూడా మానవుడు పయనించగలుగుతాడు.

●ఒకే సమయంలో రెండు చోట్ల మీరు ఉన్నట్లు మీరు తెలుసుకోవచ్చు!భౌతిక శరీరాలతో ఉండని మీ ఇతర జన్మలను గురించి కూడా మీకు తెలియవచ్చు.మీ ఆత్మ తన శక్తులన్నింటినీ మీకు ప్రకటిస్తుంది.ఆత్మ తన సర్వజన్మలనూ ఏకకాలంలో అర్థం చేసుకుంటూ ఉంటుంది. ఆ అనుభవం మీకు ప్రత్యేకంగా కనిపిస్తుంది.

●ప్రస్తుతం మీరు ఎదుర్కొంటున్న ఓ గొప్ప ఉపద్రవం మీ అనుభవాలను మీరు నమ్మలేకపోవడం!మీ శరీరం ఒక మాట అంటుంది,మీ మనస్సు మరో మాట చెబుతుంది!మీరు ఓ మాట అంటే సంఘం మరో మాట అంటుంది!

●ఇతర ప్రపంచాలల్లో జీవిస్తున్న మీ ఆత్మలన్నీ ఈ భూమి మీద సమీకృతం కాబోతున్నాయి.వాటిని దర్శిస్తున్న మీరు గడ్డకట్టుకు పోవచ్చు,హృద్రోగం వాత కూడా పడొచ్చు.కానీ ఆ ఆత్మలన్నీ స్వయంగా మీరే!ఈ భూమీ, మీరు క్రొత్త పాఠాలు నేర్చుకోబోతున్నారు!

●ఎన్నో చీకటి జీవులతో,ఎంతో భయాన్నీ,ఉద్వేగాన్ని పుట్టించే జీవులతో మీ అనుబంధం తప్పదు - ఆ జీవులన్నీ స్వయంగా వివిధ పరిధులలో ఏకకాలంలో ఉన్న మీరే కనుక!మీ వాస్తవ బహుముఖ పరిధుల జీవితాలే ఇవి అన్నీ కనుక!మీ సహజ స్వరూపం అదే కనుక!మీరు కాంతి శరీరధారులు కనుక!

● దేని పట్ల అయినా ఏ మాత్రం అనుమానం ఉన్నా ఆ పని చెయ్యకండి.

● కాంతి అంటే వెలుగు - అంటే నిర్మించడం; ప్రసరించడం; పంచుకోవడం - అని మేం వర్ణిస్తూ ఉన్నాం.చీకటి అంటే సమాచారాన్ని దాచుకోవడం; అదుపులోనే ఉంచుకోవడం అని అర్థం.వెలుగే జ్ఞానం.చీకటే అజ్ఞానం

●మీ అంశలు కొన్ని ఎక్కడో కాంతిని ఎలా స్వీకరించాలో తెలియకుండా చీకట్లో మగ్గుతూ,అజ్ఞానంతో అఘోరిస్తూ మీ ద్వారా తప్ప మరే ఇతర మార్గాల్లోనూ ఆ సామర్థ్యాన్ని పొందలేవన్న విషయాన్ని గురించి మీరు ఎప్పుడూ ఆలోచించనే లేదా?

●ఆ జీవులకు కూడా కాంతి కావాలి. వాటికి కూడా జ్ఞానం కావలి.పరిష్కారాలూ, సమాధానాలూ వాటికి కూడా కావాలి.అవి వాటికి ఎలా అందాలి?మీరే కాంతిని వాటికి అందించాలి.మీరే వాటిని మీలోకి స్వీకరించాలి.

●"అజ్ఞానంలో,చీకటిలో మ్రగ్గుతున్న నా ఆత్మలన్నింటినీ నేను స్వీకరిస్తాను.నా వెలుగులను వాటికి పంచుతాను.నా ప్రయాణాన్ని ఆ,నా అన్ని ఆత్మలతోనూ విలీనమై చేస్తాను" - అని ఓ సంకల్పాన్ని చేస్తే చాలు,ఎంతో సులభంగా జరిగే పని ఇది.

●చెడు అనబడేదానికి కూడా ఓ లక్ష్యం ఉంది!మీరు ఒకదాన్ని చెడు అని నిర్ణయించి చెప్తారు.ప్రస్తుతం భూమి మీదకు వచ్చి ఉన్న మీరు ఈ భూసాంద్రతలో చిక్కుకొని,మీ 2 ప్రోగుల జన్యువుతో అతి పేలవంగా జీవిస్తూ ఎన్నో విషయాలను మరిచిపోయి ఉన్నారు.ఇప్పుడు ఆ స్థితిలోంచి మేలుకుని మీరు ఎలాంటి స్థితికి ఎదగబోతున్నారో తెలుసుకుని ఉన్న మీకు,మీ జీవితంలో మీకు మీరే శత్రువులన్న విషయం అర్థమవుతుంది.

●ఏ ఇతరులకూ లేనంత గొప్ప అవగాహనా శక్తి కాంతిశరీర ధారులైన మీకు ఉంది.మీతో వైరంగా ఉన్నట్లు అనిపించే మీ విభిన్న స్వభావాలను మీరు స్వీకరించగలగాలి.ఆ స్వభావాలన్ని వివిధ దేహాలలో సృష్టిలో ఎన్నో చోట్ల ఉన్నాయి.

●ఈ భూమి మీదకు సమాచారాన్ని తీసుకురావడానికే ఈ భూమి మీదకు మీరు జన్మించి వచ్చారు.ఈ పరిణామ క్రమ జ్ఞానాన్ని పెంచే ప్రయత్నాన్నే మీరు అన్ని స్వరూపాలతోనూ, విభిన్న వాస్తవాలలో బల్లులలాగా, క్రిమికీటకాలలాగా,పక్షులలాగా కూడా చేస్తూనే ఉన్నారు.ఇప్పుడు మీరు పోషిస్తున్న మానవుడి పాత్రలాగే ఓ బల్లి పాత్రను కూడా మీరు పోషిస్తూ ఉండవచ్చు.ఈ జన్మలన్నీ మీ అభివృద్ధి కోసమే!

●కాంతికుటుంబ పరిజ్ఞానాన్ని భూమి మీదకి తెస్తున్న మీ మీద ఇతర భూగ్రహవాసులకు సదాభిప్రాయం ఉండదు.భూమి మీద మీ ఉనికి వాళ్ళకు నచ్చదు.వాళ్ళ దేవుళ్ళకు అనుగుణ్యంగా మీరు ఉండరు కనుక!

● ఎంతో శిక్షణను స్వీకరించిన తరువాతే మీరు ఈ జన్మను ఇష్టపడి స్వీకరించారన్న మా మాటలను మీరు విశ్వసించండి.

●సృష్టి కార్యక్రమంలో భయానికి కూడా ఓ ముఖ్యమైన పాత్రే ఉంది!దాన్ని మీరు అర్థం చేసుకోవాలి. భయం అన్నది ఓ విరుద్ధ స్వభావం కనుక దాన్ని చెడ్డదని అనుకోకండి!.

● భయాన్ని నేను అధిగమిస్తాను, భయం కూడా సృష్టిలో ఓ భాగమే,ఆ భయాన్నీ కూడా నేను ఉపయోగించుకుంటాను అని మీకు మీరే చెప్పుకోండి.ఇచ్చాశక్తితో వాస్తవాలను సృష్టించే మీ శక్తి సామర్థ్యాలు భయం మీలో తలెత్తిన వెంటనే అంతరించిపోతాయన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టుకోండి.జీవితం అంటే భయాన్నీ ఎదురుకోవడమే.

★ Chapter -- 8 ★

★ నిరంకుశత్వానికి అవతల ★

● మీ ప్రతిభాపాటవాల ఆవశ్యకత ఏ ప్రదేశాల్లో ఉంటుందో ఆ ప్రదేశాలకే మీరు అత్యంత సహజంగా చేరుకుంటారు.ఈ కారణం వల్లే ప్రస్తుతం ఎంతోమంది కాంతి కుటుంబీకులు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో జన్మలను తీసుకుని ఉన్నారు.ఇదివరకటి సోవియట్ నియంతృత్వం కన్నా ఎక్కువ స్థాయి నిరంకుశత్వమే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రస్తుతం కొనసాగుతూ ఉంది!

● మీరు ఉపయోగిస్తున్న వినోద సాధనాలన్నీ మీ ప్రకంపనాలపై అదుపును అతి సమర్థవంతంగా చేస్తున్నాయి.మీ టెలివిజన్ సెట్లను వదిలించుకోండి. *టెలివిజన్లు మీ చైతన్యంపై ఎంతో దుష్ప్రభావాలను కలిగిస్తున్నాయి*.మీ జీవితాలను అవి శాసించగలుగుతున్నాయి.మీ ఆరోగ్యాలతో అవి అడుకుంటున్నాయి.మిమ్మల్ని బలహీనుల్ని

చేస్తున్నాయి.

●టెలివిజన్ స్క్రీన్ మీద మనం గమనించలేనంత వేగంతో బొమ్మల్ని మార్చేసి చూపించే పద్ధతి ఒకటి ఉంది.వాటిని *"సబ్లిమినల్స్"* అంటారు.ఈ ప్రసారాలు మీ అచేతన మానసం మీద పనిచేస్తాయి.అత్యంత వేగంతో వచ్చే ఈ చిత్ర మాలికలు మన చేతనత్వపు మనస్సు మీద ఏ ప్రభావాన్నీ చూపించకపోయినా అచేతన మానసాన్ని ఒక్క ఉదుటున లాగి వీటిని గురించి ఆలోచించేలా చేస్తాయి.

●మన అచేతన మనస్సు చేతనత్వపు మనస్సు కన్నా 9 రేట్లు బలమైనది కనుక అది ఈ సబ్లిమినల్స్ వల్ల ప్రభావితమై మన చైతన్యాన్ని శాసిస్తాయి. ఇట్లాంటి కార్యక్రమాలు చాలావరకు ఇతర గ్రహవాసుల నుంచి అందుతున్న ప్రేరణ వల్లే భూమి మీద నిర్మించబడుతున్నాయి.

●సబ్లిమినల్స్ మిమ్మల్ని ఏమీ చెయ్యలేవని మీరు అనుకోవచ్చు.కానీ అది ఓ భ్రమ మాత్రమే. మీ ప్రకంపనలను అత్యంత ఖచ్చితంగా ఆ కార్యక్రమాలు నియంత్రిస్తున్నాయి.

● మీ వేదనల భావనల ప్రకంపనాలే కొన్ని జీవాలకు ఆహారంగా ఉపయోగపడుతుంది.టీవీ ప్రోగ్రాములను చూస్తున్న అనేక కోట్లమంది నుంచి ఉత్పన్నమవుతున్న సామూహిక ప్రకంపనాలు ఎంత ఆహారాన్ని విశ్వంలోకి పంపుతున్నాయో ఓసారి ఆలోచించి చూడండి.ఇతర గ్రహజీవులు తమ ఆహారం కోసం భూమి మీద యుద్ధాలనే సృష్టించనక్కర్లేదు.కేవలం చలనచిత్రాలను నిర్మిస్తే చాలు!

● మీ మీ శరీరాల్లో ప్రకంపనాలను ప్రేరేపిస్తున్న వార్తాపత్రికలను చదవడం మానెయ్యండి. రేడియో కార్యక్రమాలను వినకండి.టీవీలు చూడకండి.అప్పుడు మీరు అల్లకల్లోలమై ఉన్న మానసిక పరిస్థితుల నుంచీ, దిగుళ్ళ నుంచీ, వేదనల నుంచీ, వ్యామోహాల నుంచీ, ఆందోళనల నుంచీ విముక్తులవుతారు.మీ అంతరంగంలోని మాటలను అప్పుడే మీరు వినగలుగుతారు. ఎప్పటికి దారి తప్పిపోరు.ఎంత ప్రశాంతతతో మీరుంటే అంత మేలు మీకు కలుగుతుంది.

●కంప్యూటర్ల వల్ల కూడా ప్రమాదాలు మానవులకు కలుగుతున్నాయి."వైడ్ ఏరియా నెట్ వర్క్ " లో 'మెయిన్ ఫ్రేమ్' కంప్యూటర్లతో పనిచేస్తున్న వారికి ఎన్నో రుగ్మతలు కలుగుతున్నాయి. తలనొప్పి,నడుము నొప్పి, నాడీమండల రుగ్మతలు, సర్వసామాన్యం అయిపోతున్నాయి.పర్సనల్ కంప్యూటర్ల వల్ల అంత హాని కలగడం లేదు.

● నిజమైన హాని టీవీల వల్ల కాదు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే రీతుల్లోనే!.

● మీ మానసిక సంక్షోభాలకు దోహదం చేసే విషయాల వల్ల కూడా మీరు అదుపు చెయ్యబడుతున్నారు.హింస వల్ల,ప్రమాదాల వల్ల జరుగుతున్న మరణం మిమ్మల్ని క్రుంగదీయవచ్చు.నిష్కరణంగా అమాయకులు బలైపోతున్నారని మీకు అనిపించవచ్చు. వాస్తవంలో ఎవరి చావులను వారే నిర్ణయించుకుని వస్తారు.

●గర్భస్రావాల గురించి ఆందోళన చెందకండి.గర్భస్రావాలు జరగనక్కర్లేదు.కడుపే తెచ్చుకోకుండా ఉండవచ్చు!అదెలా సాధ్యం? - పిల్లలు అక్కర్లేదని గట్టిగా ఓ నిర్ణయం తీసుకుంటే చాలు!ఇచ్ఛశక్తిని ఉపయోగించుకుని గర్భం రాకుండా చేసుకోవచ్చు.

●మిమ్మల్ని మీరు తెలుసుకుంటే,మీ శరీరంపై మీ ఆలోచనలపై ఆదుపును మీరు సాధిస్తే, ఇంకెవ్వరూ మిమ్మల్ని తమ అదుపులో ఉంచుకోలేరు.

★ Chapter -- 9 ★

★ క్రొత్త మహత్తర పరిధులు ★

●భూమి మీద చలనచిత్రాలు ఉన్నట్లుగానే విశ్వంలో మరో చోట *'హోలోగ్రఫీ పరిశ్రమలు'* ఉన్నాయి.

●హోలోగ్రఫీ అంటే 3 పరిధుల్లో - అంటే ఎత్తు - వైశాల్యం - లోతు ఉన్న చిత్రాలవంటివే -3-D (3-Dimensional

pictures) చిత్రాలవంటివే. కానీ ఈ హోలోగ్రామ్ లు నిజమైన,సజీవమైన చిత్రాలనే సృష్టించి చూపిస్తాయి. వాటిని చూస్తున్న వారికి అవి నిజంగానే వాస్తవంగానే కనిపిస్తాయి.

●భూమి మీదకు సమయ ద్వారాల (time - portals) గుండా ఈ హోలోగ్రాఫిక్ ప్రసారాలు జరుగుతున్నాయి.ఎన్నో వేల సంత్సరాల నుండి భూలోకవాసులను గమనిస్తూ అదుపులో ఉంచుకుంటున్న ఈ ఇతర విశ్వగ్రహవాసులకు భూమి మీది ప్రకంపనాలతో ఆడుకోవడం అతి సుళువు కనుక మానవుల్ని ఈ హోలోగ్రఫీ సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో సుళువుగా మభ్యపెట్ట గలుగుతున్నారు.భూ లోకావాసులను మోసం చెయ్యగలుగుతున్నారు.

●నిజంగా కనిపించే ఈ హోలోగ్రఫీ విజ్ఞానంతో మానవుడి చైతన్యాన్ని అదుపుచేసి మానవుణ్ణి అజ్ఞానంలోనే ఈ జీవులు ఉంచగలిగారు.ఈ భూమి మీద ఇలాంటి హోలోగ్రఫీ ప్రసారాలు ఏకకాలంలో ఎన్నోచోట్ల పలుమార్లు జరిగాయి.భూమి మీద పౌరాణిక గ్రంథాల్లో వర్ణించబడిన దైవదర్శనాలు ఇవే!

● ఈ శతాబ్దంలో ప్రస్తుతం మీ భూమి మీద కనిపిస్తున్న ఎగిరే పళ్ళాలు (flying saucers) లేక గుర్తుపట్టని ఎగిరే వస్తువులు U.F.O.'s (Un-identified flying objects) ఇలాంటి హోలోగ్రాఫిక్ ప్రసారాలే.

●సమీప భవిష్యత్తులో ఇలాంటి ప్రసారాలను ఎన్నింటినో మీరు కూడా భూమి మీదే మళ్ళీ చూడవచ్చు.మధ్య ప్రాచ్య దేశాల్లో ఇలాంటివి ఎక్కువగా కనిపిస్తాయి.

● మానవ చరిత్రను ప్రభావితం చేసే ఓ గొప్ప హోలోగ్రఫీ ప్రసారం ఈ భూమి మీద జరిగింది!అదే క్రీస్తును శిలువ వేసే నాటకం!చరిత్ర వివరిస్తున్న ఈ అంకంలో ఆ పవిత్రాత్ముడు స్వయంగా పాల్గొనలేదు!ఈ ఉద్వేగభరిత సన్నివేశం మరోచోట సాంకేతిక పరిజ్ఞానంతో మహత్తరంగా నిర్మింపబడి వీక్షిస్తున్న వారికోసం అద్భుతమైన హోలోగ్రఫీ సాంకేతిక నైపుణ్యంతో భూమి మీద ప్రసారం చెయ్యబడింది!.

●మరోమారు రాబోయే రక్షకుడు కూడా ఓ హోలోగ్రఫీ ప్రసారమే అవుతుంది.కాబట్టి విజ్ఞతతో ఉండండి.సైతాను వల్ల ప్రేరితులైన వారు మాత్రమే ఇలాంటి బోధనలను చేస్తారని,మత ద్రోహుల్ని క్షమించకండి అని ఎందరో అనవచ్చు.పవిత్రగ్రంథం ప్రవచిస్తున్న దాన్ని ఆపేక్షించవచ్చునా?విపరీత వ్యాఖ్యలు చెయ్యవచ్చునా?అని అనవచ్చు.కానీ స్వార్ధ ప్రయోజనాలతో భూమి మీద మానవుల్ని అదుపులో ఉంచుకోవాలని అనుకునేవాళ్ళే ఈ హోలోగ్రఫిక్ ప్రసారాలను చేశారు.

●ఇప్పుడు వాస్తవాన్ని మనం దర్శిద్దాం. *క్రీస్తు* ఓ వ్యవస్థను విధ్వంసం చేసిన వ్యక్తి. *కాంతి కుటుంబీకుడే అతడు!*.మధ్య ప్రాచ్యం మీద సమయ ద్వారం గుండానే ఆయన భూమి మీదకి పంపబడ్డాడు!ఆ మార్గంలోనే మరెందరో కూడా భూమి మీదకు రాగలిగారు.వాస్తవంలో క్రీస్తు ఒక మనిషి కాడు. ఎందరో విజ్ఞుల సమూహమే క్రీస్తు!

●మానవ శరీరంతో దేన్ని సాధించవచ్చునో ఆ క్రీస్తు సమూహం మానవాళికి విశదీకరించింది. తరువాత ఇతర విశ్వాంతరాల వాళ్ళు భూమి మీదకి వచ్చారు. *ఇది స్వేచ్ఛా ఆవరణ ఉన్న భూమి. ఎవరైనా,ఏదైనా ఇక్కడ చేయవచ్చు.మనకు కావాల్సింది మనం చేద్దాం అనుకున్నారు.క్రీస్తు శిలువ నాటకాన్ని హోలోగ్రఫీ నైపుణ్యంతో నిర్మించి భూమి మీద విడుదల చేసి ఒక్క ఆటే ప్రదర్శించారు.ప్రజల్లో భయాందోళనలను సృష్టించారు.ప్రాథమిక సృష్టికర్త ప్రణాళికను తల క్రిందులు చేశారు.

●అనుభవించి వీటిని గ్రహించండి.ఆలోచించి కాదు!హేతువాదంతో నిరూపించగలిగే అంశం గురించి కాదు మేం వర్ణిస్తున్నది.ఓ అనుభూతి కార్యక్రమం ఇది. *మీ శరీరంలో ఎం జరుగుతుంది?మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి - నేనెవర్ని?ఈ కనిపిస్తున్నది ఏమిటి?ఇందుల్లో నేను ఎక్కడ ఉన్నాను?అప్పుడే మీకే మీ గురించి తెలుస్తుంది.

●రోదసీ నౌకల్లోంచి మీకు సంకేతాలు అందుతాయి.దివ్యశ్రవణం మీకు వినిపిస్తుంది.మీ విశ్వాసం ప్రబలమై ఓ కాంతి జీవి మీ ముందు భౌతికంగా ప్రత్యేక్షమై ప్రజ్ఞానాన్ని మీకు ప్రబోధిస్తాడు. సాక్షాత్తుగా ఆ కాంతి జీవి మీరేనని మీరు గ్రహిస్తారు.

●అత్యంత వాస్తవాలుగా కనిపించే హోలోగ్రఫీ ప్రసారాలు జరిగే స్థలాల లోని శక్తి క్షేత్రాలను మీరు డౌస్(Dowse) చేసి గుర్తించవచ్చు. డౌస్ అంటే భూగర్భ జలాలను కానీ,భూగర్భంలో ఉన్న లోహాలను గానీ తాంత్రికంగా దర్శించే ఓ విద్య. 'Y' ఆకారంలో ఉన్న ఓ కర్రముక్కను రెండు చేతుల్తోనూ తేలిగ్గా పట్టుకుని డౌస్ చేసేవాడు నడుస్తూ ఉంటే ముందున కర్రపుల్ల భాగం నీళ్ళుగానీ, లోహంగానీ ఉన్న ప్రదేశం వైపు క్రిందికి వాలి ఆ నిక్షేపాలను గుర్తించి వెల్లడిస్తుంది.

● ఈ ప్రసారాలు సజీవంగా కనిపిస్తూ ఉంటాయి.ఓ నాటకం లాగా.ఆ పాత్రల మధ్య,లేకపోతే వాటి చుట్టూ ఇష్టం వచ్చినట్లు నడిచి పాత్రధారులను లేక ఆ వస్తువులను అన్ని కోణాల నుంచీ చూడవచ్చుకుడా!మీకు కనిపిస్తున్నవన్నీ మీ చుట్టూ నిజంగానే జరుగుతున్నాయని మీరు ఒట్టుపెట్టి సాక్ష్యం కూడా చెప్తారు!మీరు సమాచారాన్ని అందించడానికి కాక మిమ్మల్ని అదుపులో ఉంచుకోవడానికి, మీ చైతన్యాన్ని ప్రభావితం చేయడం కోసమే ఈ ప్రసారాలు సృష్టించబడుతున్నాయి.

● ఈ హోలోగ్రఫీ సజీవ ప్రసారాలను సమయద్వారాలు గుండా భూమి మీద ప్రసారం చెయ్యవచ్చు.ఈ హోలోగ్రఫీ పరిజ్ఞానం ఈ 3 పరిధుల భూమి మీద లేదు!మరింత ఎక్కువ పరిధులున్న ప్రపంచాలలో ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉంది!ఒక పరిధిలోని జీవులు కేవలం ఈ సమయ ద్వారాల గుండా తమ హోలోగ్రఫీ ప్రసారాలను తక్కువ పరిధి ఉన్న లోకపు భూముల మీద చెయ్యగలుగుతాయి.

●ఈ ప్రసారాల వల్ల మానవులు ఎన్నోసార్లు మోసాగించబడ్డారు. మానవ జన్యువులలో 10 ప్రోగులు కాంతి ప్రసార వలయంలో ఉండకపోవడమే ఇందుకు కారణం. *కాంతి కుటుంబీకులైన మీరు ఈ పరిస్థితిని చక్కబెట్టడానికే, భూమి ప్రకంపనాలను మార్చడానికే మీరు జన్మలను సంకల్పించుకుని భూమి మీదకి వచ్చారు.మానవ జన్యు పునర్ నిర్మాణమే మీ ధ్యేయం,లక్ష్యం.

●సమయ ద్వారాలు దక్షిణ అమెరికా మీదా,ఉత్తర అమెరికా మీదా,ఆసియా,చైనా ఇంకా ఎన్నో దేశాల మీద ఉన్నాయి.ఈ భూమి మీద సమయ ద్వారాల్లో ప్రాచ్యం మీద సమయ ద్వారామే అతిపెద్దది.

●మధ్యప్రాచ్యంలో ఉన్న సమయద్వారం ఎన్నో పరిధుల విశ్వాలకు అనుసంధింపబడి సంయోగంలో ఉంది.మహాసుడి లాంటి ఆ సమయ ద్వారం నుండి ఎన్నో నాగరికతలు మధ్యప్రాచ్యంలోకి వచ్చాయి.గత 30,40 వేల సంవత్సరాలలో ఎన్నో పురాణ గాథలు అక్కడ సజీవంగా జరిగాయి.

●ఓ ప్రసారం ఒక చోట జరిగిందంటే దానికి అర్థం ఏ విశ్వం జీవులో తమ నాగరికతకు అక్కడ ప్రసారం చేస్తున్నారని అర్థం.

★ Chapter -- 10 ★

★నవ్యకాంతి రూపురేఖా విశేషాలు★

●ప్రస్తుతం నవ్యోదయాన్ని, కాంతిని, జ్ఞానాన్ని భూమి మీదకి తెస్తున్నవారు మీరే!మీరు అత్యంత ప్రాచీన సంస్థకు,అత్యంత ప్రాచీన సంఘ వ్యవస్థకూ చెందిన సభ్యులు. కాకపోతే ఈ పుస్తకం వైపు మీరు ఆకర్షింపబడి ఉండేవారు కాదు!.

●ఈ సంస్థ సభ్యులు సరైన సమయాల్లో అనేక సార్లు భూమి మీదకొచ్చి ఓ పక్క తమ స్వంతశక్తిని సమీకరించుకుంటూ మరో ప్రక్క రోదసీ నుంచి ప్రసరిస్తున్న శక్తిని కూడా భూమి మీద పంచుతూ ఉంటారు.విశ్వంలోంచి భూమి మీదకి,భూమి నుంచి విశ్వంలోకీ శక్తి ప్రసారాలు సాగుతూనే ఉన్నాయి.

● కాంతికుటుంబీకులు ఈ విశ్వంలోని నిర్దిష్ట కేంద్రీయ సమాచార ప్రసార కేంద్రాల నుంచి వస్తున్నవాళ్ళు.పాలపుంత విశ్వంలో అనేక సూర్యకేంద్రాలు ఉన్నట్లే ఈ బ్రహ్మాండ విశ్వం కేంద్రంలోనూ ఓ సూర్య కేంద్ర వ్యవస్థ ఉంది. మయనులు దీన్ని 'ఆల్ సియోన్' అని అంటారు.ఇంకా ఎన్నో పేర్లు ఈ సూర్యకేంద్రానికి ఉన్నాయి. *భారతీయులు 'కృత్తిక' అని పిలిచే నక్షత్రరాశి ఇదే.ఈ సూర్యుడిలో కాంతి ఉంటుంది. కాంతిలో సమాచారం ఉంటుంది.

●అనంత చైతన్యంలో కాంతి కూడా ఓ సామ్రాజ్యం!ఇంకా ఎన్నో సామ్రాజ్యాలు అనంత చైతన్యంలో ఉన్నాయి! కాంతే పరమావధి అనీ, మీ ప్రయత్నాలే మహత్కార్యాలనీ మీరు అనుకొనక్కర్లేదు! మీ వంతు కర్తవ్యాన్ని మీరు చేస్తున్నారు.ఇతర కార్యాలను మరికొందరు చేస్తూ ఉండవచ్చు.

●అన్నిటినీ ప్రాథమిక కర్తే సృష్టిస్తూ ఉన్నాడనీ,సర్వులలోనూ ఆయనే ఉన్నాడనీ,అందరిలో ఉండి ఆయన కూడా నేర్చుకుంటూనే ఉన్నాడనీ మర్చిపోకండి!మీరు చైతన్యంలో పరిపూర్ణులు అవుతూ ఉంటే ఆ సామర్థ్యాన్ని ప్రాథమిక సృష్టికర్త కూడా పొందుతూనే ఉన్నాడనే విషయాన్ని మర్చిపోకండి.

● అత్యంత సూక్ష్మమైన క్రిమి నుంచి అతి పెద్ద జీవులన్నింటిలోనూ ఆ చైతన్యమే ఉందనీ, కాంతిలో ఉన్నట్లే హింసలో కూడా ప్రాథమిక సృష్టికర్త ఉన్నాడని, హింసకు కూడా ఓ దివ్యాశయం ఉందనీ మర్చిపోకండి.

●కాంతి సామ్రాజ్యాలు,చైతన్య సామ్రాజ్యాలు - అని మేం వర్ణిస్తూ ఉన్నవి కేవలం మాటల పొందికలు మాత్రమే!వాటి ద్వారా మేం బోధిస్తున్న సిద్ధాంతాన్ని మీరు సరిగ్గా అర్థం చేసుకోవాలి.

★ బ్రహ్మాండమంతా చైతన్యంతోనే నిండి ఉంది..

★ బ్రహ్మాండంలో అసంఖ్యాకంగా విశ్వాలున్నాయి.

★ వాటిల్లోనూ చైతన్యం ఉంది.

★ విశ్వాలలో అసంఖ్యాకంగా సూర్య కుటుంబాలున్నాయి.

★ వాటిల్లోనూ చైతన్యం ఉంది.

●సూర్య కుటుంబాల్లోని గ్రహాల్లో గ్రహాల్లోని పెద్ద, చిన్న జీవరాసుల్లో చైతన్యం ఉంది.జ్ఞానం ఉంది.కాంతి ఉంది.బ్రహ్మాండం నుంచి ఓ పరమాణువు వరకూ అంతా చైతన్యమే,అంతా జ్ఞానమే. అనంత సామర్థ్యాలూ,అనంత అవకాశాలూ, అనంత సమస్యలూ, అనంత పరిష్కారాలూ అందులోనే ఉన్నాయి.

● కాంతి కుటుంబీకులైన వారు ఓ బ్రహ్మాండ విశ్వ కేంద్రమైన కృత్తికా తారా మండలవాసులు.

● వెలుగు అన్నా,కాంతి అన్నా,చైతన్యం అన్నా,ఎరుక అన్నా,ప్రజ్ఞానం అన్నా,ఎన్ని మాటలన్నా వాటి అర్థం ఒకటే.

●సృష్టి రహస్యాన్ని మీ ఎరుకలోకి తెచ్చుకున్నారంటే వాస్తవాలను మీ అదుపులో ఉంచుకోగల, పరివర్తించగల సామర్థ్యాలు మీకు లభిస్తాయి.ఏ రూపాన్నయినా సృష్టించగల,ఏ అవతారాన్నయినా ధరించగల నైపుణ్యం మీకు లభిస్తుంది.

●జీవ స్వరూపాలను అధ్యయనం చెయ్యాలని కుతూహలంతో ఇతర గ్రహవాసులెందరో తమ సృష్టి రహస్యాన్ని విజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ శరీరపు అణువులను తగినట్లు మార్చుకొని మానవుల వేషాలతో ప్రస్తుతం భూమి మీదకు వచ్చి ఉన్నారు. భూమి మీద ఉండి పరిశీలిస్తూ,జ్ఞాన సమీకరణ చేసుకుని ఆ జ్ఞానాన్ని తమ విశ్వాలకూ, ప్రపంచాలకూ వినియోగం కోసం తీసుకుని వెళ్తారు.

● భూమి మీద ఉన్న 'బలీయమైన ప్రకంపనాల మీద' అదుపు వల్ల భూమి మీదకు మానవ రూపాలతో వస్తున్న జీవులకు కూడా ఆ కర్తవ్యాన్ని గుర్తుంచుకోవడం ఎంతో కష్టమైన పనే! మీరు 'కాంతి కుటుంబీకులే' నన్న ఎరుక మీకు అచిరకాలంలోనే కలుగుతుంది.

● విభిన్న పరిధుల ప్రపంచాలలో విభిన్న రీతుల అనుభవాలూ విభిన్న జ్ఞాన స్వీకరణా నియమాలూ ఉంటాయి.ఈ భూమి మీద 3 పరిధులు ఆవరణలో మానవులుగా చిక్కుబడిపోయి ఉన్న మీకు మీరు పొందగల అనుభవాలకు కొన్ని నిర్ణీత హద్దులు ఉన్నాయి. *ఇక్కడ ఓ సమయంలో ఒక అనుభవాన్ని మాత్రమే పొందగల అభ్యంతరం ఉంది.

●మీ ప్రకంపనల సామర్థ్యం మీ నాడీ మండల ప్రతిస్పందించే తీరూ నియంత్రించబడే ఉన్నాయి. కనుక,మీ ఆ

అవగాహనా పరిధి కూడా సంకుచితంగానే ఉండి కేవలం ఒక్క అనుభవాన్ని మాత్రమే ఓ నిర్ణిత సమయంలో మీరు పొందగలుగుతున్నారు.

● కాంతి కుటుంబీకులైన మీరు భువాసుల కంటే శ్రేష్ఠులు. బహుముఖ పరిధుల ప్రకంపనాలలో ప్రవేశించి పరిగ్రహించి పరివర్తించే ప్రజ్ఞాపాటవాలు మీ పూర్వజన్మల్లో మీరు స్వీకరించిన శిక్షణల వల్ల మీలో సంపూర్ణంగా ఏర్పడే ఉన్నాయి

● కొన్ని కోట్ల మంది కాంతి కుటుంబీకులు మీకు తోడుగా మానవ దేహాలను ధరించి భూమి మీదే ఉన్నారు.మీరు కాంతి కుటుంబీకులే నన్న ఎరుక మీలో కలిగిన తక్షణం ఈ భూమి మీద ప్రకంపనాల అదుపు లోంచి మీరు తప్పించుకోగలుగుతారు.మానవ వేదనల నుండి బయట పడి కార్యోన్ముఖులవుతారు.బహుముఖ పరిధుల సామర్థ్యం మీకు తక్షణం లభిస్తుంది.

●కాంతికుటుంబీకులైన మీకు 3 లక్షల సంవత్సరాల క్రితం భూమి మీద జరిగినవన్నీ మీకు స్పష్టంగా అర్థమవుతాయి.ఆ చరిత్రను మీరు అందరికీ అందిస్తారు.మానవుడి పూర్వ వైభవాన్ని మళ్ళీ మీరు పునరుద్ధరిస్తారు.

● మానవుడి ప్రకంపనాలను అదుపు చేసిన ఇతర గ్రహవాసులు మానవ శరీరపు లోపల ఉన్న సజీవ గ్రంథాలయాన్ని అస్తవ్యస్తం చేసేసి, జ్ఞాన ప్రసార వలయంలోంచి జన్యువులోని 10 ప్రోగుల్ని లాగేసి,వాటిని పనిచేయకుండా చేసి,భయప్రకంపనాలే మానవుడి నుంచి ప్రసరించేటట్లు చేశారు. *గత 3 లక్షల సంవత్సరాల నుంచీ భూమి మీద నుంచి భయ ప్రకంపనాల శక్తే విశ్వంలోకి ప్రసారింపబడుతుంది.

● మీ భయాల,వేదనల,భావాల యొక్క ప్రకంపనాల శక్తే మిమ్మల్ని అదుపులో ఉంచుకుంటున్న వారి ఆహారమని మేం ఇదివరకే మీకు చెప్పి ఉన్నాం.ఆ ఆహారం ఇకపై వాళ్ళకు అందకుండా మీరు మనవుణ్ణి పరివర్తిస్తారు.ఆ

తర్వాత ఆ ఇతర గ్రహవాసులు తమ ఆహారపు అలవాట్లయినా మార్చుకోవాలి;లేకపోతే ఈ భూమిని వదిలిపెట్టి అయినా వెళ్లిపోవాలి.

● మీ భవిష్యత్తు లోని అనుభవాలను ఎప్పుడూ మీ గతంతో అనుసధించే యత్నాలను ఇకపై చెయ్యకండి!భవిష్యత్తు పాడైతే దానికి కారణం గతమేనని సాకులు చెప్పే యత్నాలు ఇకపై చెయ్యకండి!సమర్థించుకోవడంలో మహా సమర్థులు మీరు!.

●ఓ శిశువు అనుభంలోకి పవేశిస్తున్నంత అమాయకంగా మీరూ భవిష్యత్తులోకి సాగాలి! ఆలోచనలే అనుభవాలను సృష్టిస్తాయి.ఆలోచనలే వాస్తవాలను సృష్టిస్తాయి.ఈ పరమ రహస్యం మీకు అందకుండా ఇప్పటివరకూ జాగ్రత్తలు తీసుకోబడ్డాయి.

●ఈ భూమి ప్రాథమిక ప్రణాళికలో మీరు ఉన్నారు. స్వేచ్ఛా జీవన ప్రపంచాన్ని నల్లచొక్కాల *"లిజ్జీ దేవుళ్ళు".3 లక్షల ఏళ్ళపాటు మానవులందరినీ తమ అదుపులోనే ఉంచుకోగలిగారు. అయితే వాళ్ళ రోజులు పోయాయి!వాళ్ళకు కాలం చెల్లింది!

● భూమి మీద కాంతిని నింపడానికే మీరు వచ్చారు.మీకు తోడుగా కోట్లాది కాంతికుటుంబీకులు కూడా మీకు సహకరిస్తూ ఉన్నారు. దురాక్రమణకు గురైన భూమిని మీరు మళ్ళీ స్వంతం చేసుకోవాలి.భూమి మీద కాంతి మళ్ళీ నిండాలి.

★ Chapter -- 11★

★ ఆట పేరు ★

●నిరంతరం జాగృతిలోనే ఉండాలి.భవిష్యత్తు ఊహల్లో, గతాన్ని గురించిన ఆలోచనలలో మీరు ఉండకుండా ఎప్పుడూ వర్తమాన క్షణంలోనే జీవిస్తూ ఉండాలి.

●స్పష్టంగా మీరు సంకల్పిస్తే మీరు ఊహిస్తున్నవన్నీ సంభవాలు అవుతాయి.మీలో చాలామందికి మీ వాస్తవాలను మీరు సృష్టించుకుంటున్నట్లే ఇతరులు కూడా వాళ్ళ వాళ్ళ వాస్తవాలను వాళ్ళే సృష్టించుకుంటున్నారనే విషయం అంత సులభంగా అర్థం కాదు.

● *బీదరికంతో దుర్భర దరిద్రంతో పస్తులుంటున్న వారు తమ తమ వాస్తవాలను అలా ఎందుకు సృష్టించుకుంటున్నారో మీకు అర్థం కాదు!అటువంటి వాళ్ళ మీద జాలిపడి సహాయం అందించే మీ ప్రయత్నంలో వాళ్ళు నిజంగా నిర్భరులే అన్న ఆలోచనను మీరే ప్రేరేపిస్తారు.ఆ ఆలోచన తర్వాత మీకు కూడా వర్తిస్తుంది. మీరు అన్ని జీవిత వేశాలనూ,అన్ని జీవిత పాఠాలనూ గౌరవించాలి!వారి వారి అనుభవాల వల్ల వారి వారి అభివృద్దే జరుగుతుందని మీరు మర్చిపోకండి!.

● ఇప్పటి మీ జీవితం ఇదివరకు మీరు సంకల్పించి కోరుకున్నదే!మీ అభిప్రాయాలను సంఘం గౌరవించాల్సిన అవసరం కోసం మీరు ప్రాకులాడకండి.చక్కటి స్వాభిప్రాయాన్ని మీరే పొందండి.

● చెయ్యాలి, ప్రయత్నించాలి అనే మాటలను మాత్రం మీరు ఉపయోగించకండి!ఓ పని చేయడానికి ఎవరో మిమ్మల్ని బలవంత పెడుతున్నట్లే ఆ మాటలు అర్థాన్ని అందిస్తాయి. ప్రయత్నిస్తాను అనేది ఓ సాకు మాత్రమే!నేను సృష్టిస్తున్నాను, నేను చేస్తున్నాను, నేను సంకల్పిస్తున్నాను,నేను ఆ పని అయ్యేలా చూస్తున్నాను - అనే పద్ధతిలోనే మాట్లాడండి!నేను ప్రయత్నిస్తున్నాను అని ఎప్పుడూ అనకండి!.

● తనను తాను విశ్వసిస్తే ఆత్మే స్వయంగా మరెన్నిటినో మీకు అందిస్తుంది.ఇది ఇప్పటివరకూ సంభవించకపోవడానికి గల ఏక కారణం ఆ సత్యాన్నిమీరు విశ్వసించకపోవడమే.

● మీ ఆలోచనల ఫలితమే మీరు!మీరు ఎలా ఊహించుకుంటారో, అలాగే తయారవుతారు!సంకల్పమే మీ విశ్వశాసనం!ఇది మీకు అర్థం అవుతే,మీ శరీరాన్ని మీరే నిర్మించుకోవచ్చు!మీ వయస్సును మీరే నిర్మించుకోవచ్చు!మీకు నచ్చే విధంగా మిమ్మల్ని మీరే తీర్చి దిద్దుకోవచ్చు.

★ Chapter -- 12 ★

★ కాంతిధారణం భీతావహం★

●మీరూ,మీ రాజకీయ నాయకులూ ఏనాడూ ఊహించలేని ఎన్నో సంఘటనలు రోదసీ తలలాలో సంభవిస్తున్నాయి!దేవుళ్ళు గురించి మీకు ఇప్పటివరకూ ఉన్న పిచ్చి పిచ్చి అభిప్రాయాలను వదులుకోవాలి.

●అనేక పరిధులలో జీవిస్తూ కోరుకున్న చోట్లకి మీ చైతన్యాన్ని తెచ్చుకోగల సామర్థ్యం మీకు మీకుంది.ఈ భూమి లోంచి మరెన్నో ప్రపంచాలు సృష్టింపబడుతున్నాయి.అప్పుడప్పుడు ఆ మాటలను శంకించే పరిస్థితులు కూడా మీకు ఏర్పడవచ్చు.

● మీ ఎదుగుదలను అనుసరించి మాత్రమే సమాచారాన్ని మేం మీకు అందించగలం.ప్రజ్ఞావంతులై వివేకంతో మీరు ప్రశ్నిస్తేనే మేం మీ స్థాయికి తగిన సమాచారాన్ని అందించగలం - "ఒకరి విషయంలో కల్పించుకోకూడదు" అన్న దైవ నిర్ణయాన్ని అనుసరించి.

●ఈ సృష్టి నియమాన్ని భూమి మీద ఉల్లంఘించిన వారెందరో ఉన్నారు.మా ప్రపంచాలలో కూడా ఇదే జరిగింది. భూమి ఓ స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న స్వేచ్ఛా లోకమని మేం ఇదివరకే మీకు చెప్పి ఉన్నాం. అన్నీ భూమి మీద సాధ్యాలే.అనేక విశ్వాల వాళ్ళెందరో మిమ్మల్ని తమ ఆధీనంలో ఈ కారణం వల్లే ఉంచుకోగలుగుతున్నారు!

● భూమి మీదకు కాంతిని తేవడానికే మా బోధనలు సాగుతున్నాయి. కాంతే సమాచారం.కాబట్టి కాంతి కుటుంబీకులే సమాచార కుటుంబీకులు.ఇతర చైతన్యాలు కూడా ఉన్నాయి.'సమార కుటుంబీకులు కూడా ఉన్నారు'!మిమ్మల్ని కొన్ని కోట్ల సంవత్సరాల నుంచీ అధ్యయనం చేస్తూ మీ చైతన్యం మీద అదుపును వారు

సాధించగలుగుతున్నారు.

●భూమి మీదకి తిరిగి వచ్చిన తెల్ల చొక్కాల వాళ్ళు మీరే!నవ్య ఉషస్సును మీరు సమీపించబోతున్నారు!సంవత్సరం క్రితం మీరు ఎలా ఉండేవారో ప్రస్తుతం ఎలా ఉన్నారో ఓసారి వెనుతిరిగి చూసుకోండి!మీరెంత బలాన్ని సమీకరించుకున్నారో మీకే అర్థం అవుతుంది!

●భూమి మీదకి వస్తున్న వారు ఎవరో మీరు సరిగ్గా అర్థం చేసుకోవాలి.వాళ్ళను గురించి సరైన అవగాహన మీకు లేకపోతే మీరు మోసపోతారు. మిమ్మల్ని మభ్యపెట్టడం,మోసం చెయ్యడం ఎంతో సుళువని మాకు తెలుసు - సరిగ్గా ఆ పనినే మేం కూడా చేసి ఉన్నాం కనుక.మీ పురోభివృద్ధి కోసమే కొన్ని సార్లు మేము అలా చెయ్యాల్సి వచ్చింది.జరుగుతున్న కథ మొత్తం ముందే తెలిసిపోయి ఉంటే మీలో ఎందరో ఇప్పటికే పారిపోయి ఉండేవాళ్ళు.

●బాహ్యం నుంచి మీకు అందుతున్న విషయాల వల్లే మీరు నిర్మింపబడుతున్నారు.మీ జన్యు ప్రణాళిక పరిపూర్ణమై అందుల్లోని 12 ప్రోగులూ పునర్జీవం అయ్యాక ఇప్పటి మీ జ్ఞానం అసంపూర్ణమనే ఎరుక కలుగుతుంది.ఎందుకూ పనికిరాని విషయాలనే మీరు ఇప్పటివరకూ నేర్చుకున్నారని అప్పుడు మీకు అర్థం అవుతుంది.

● కాంతి ధరించడం అన్నది భయం పుట్టించే అంశం!కాంతి మీలోకి చేరగానే పరివర్తించే కార్యం ప్రారంభమవుతుంది!ఆ కార్యం ఎప్పుడూ సంతోషభరితంగానే, ఉద్ధరించే పద్ధతిలోనే, సుఖాన్నిచ్చేదిగానే ఉండదు!

● ఆ నల్లచొక్కాల వాళ్ళలోనూ,కాంతికుటుంబీకుల లోనూ ప్రాథమిక సృష్టికర్తే ఉన్నాడనే విషయాన్ని మరచిపోకండి!సర్వజీవరాసులూ ఆయనే!.

● మీ అనుభవాలలోకి వచ్చే సంకేతాలను గుర్తించి వర్తించాలి!ఓ పుస్తకం షెల్ఫు లోంచి క్రిందికి పడితే దాన్ని తీసి మీరు చదవాలి!సాకులు చెప్పి తప్పించుకోకూడదు!ఇష్టాలనూ,అయిష్టాలనూ పట్టించుకోకూడదు!

● అది నావల్ల కాదు ,పనికి మాలిన విషయం ఇది, అనే మాటల్ని మీరే అంటున్నప్పుడు ఎంతో జాగ్రత్తగా ఆ మాటలను గమనించి చూడండి. ఎంతి ప్రాముఖ్యం ఉన్న మాటలివి.

● మేం ఎంచుకోబడ్డ వాళ్ళము అని పొంగిపోకండి!మిమ్మల్ని ఎవరు ఎంచుకున్నారు?మిమ్మల్ని మీరే ఎంచుకున్నారు!ఏ గొప్ప సంఘంలోనో మీరు లేరు.అయినా మరో విధంగా మీరు అలాంటి వారి!ఇందులోకి ఎందుకు వచ్చారో మీకు బాగా తెలుసు.

●నమ్మకం అంటే ఏమిటి?మీ ఆలోచనే సృష్టి చేస్తాయన్న విషయాన్ని అంతఃప్రజ్ఞతో పూర్తిగా తెలుసుకొని ఉండడమే నమ్మకం అంటే!మీరు ఆలోచిస్తున్నదే ఉన్నది అని తెలిసి ఉండడం!అదే నమ్మకం అంటే.ఆ నమ్మకాలు మీలో ఏర్పడ్డాయంటే మీ జీవితాలు దివ్యాలు అవుతాయి.

★ Chapter -- 13★

★ ఎవరి ఆశయం మీరు?★

●ఓ ఆశయంతోనే మీరు జీవిస్తున్నారన్ని మేం చెప్పి ఉన్నాం. మీరు ఉంటున్నది ఎవరి ఆశయంతో?మీరు ఎప్పుడైనా దీన్ని గురించి ఆలోచించారా?అన్ని అంశాలూ కలిసే సంపూర్ణ చైతన్యం ఏర్పడుతుంది.ఆ సంపూర్ణ చైతన్యపు ఆశయాన్నే మీరు అన్వేషించాలి.

●అన్ని చైతన్యంశాలు ఈ విశ్వంలో ఒకదాన్నొకటి నిరంతరం ప్రేరేపించుకుంటూనే ఉంటాయి.ఈ ప్రేరణలే ఈ విశ్వం తన చైతన్యంతో స్వీయానుభవాన్ని పొందడానికి దోహదం చేసే ఏకైక మార్గం.

●ఇతర విశ్వాల ప్రణాళికలు విభిన్నంగా ఉంటాయి.మీ పాలపుంత విశ్వంలో 'స్వతంత్ర సంకల్పాల వ్యవస్థ' ఉంది.ఇక్కడి సంకల్పాలు అన్నీ ఒకదాన్ని మరొకటి ప్రేరేపించుకుంటూనే ఉంటాయి.అన్నీ కలసి పనిచేస్తూ ఉంటాయి.మీ భూమి పరిస్థితి సరిగ్గా ఇదే.

● మీరు కాంతికుటుంబీకులనీ, బహుముఖ పరిధుల సామర్థ్యం మీకుందనీ మాకు తెలుసు.మీరు భూమి మీద ఎన్నోసార్లు జన్మించి అనుభవాలను సంపాదించుకొని ఉన్నారు.మానవుడి భయాలకూ, ఆవేశాలకూ, వేదనలకూ కారణమేమిటో పూర్తిగా గ్రహించడానికే మీ జన్మలు అన్నీ అవసరమయ్యాయి.భూమిని కాంతిమయం,జ్ఞానమయం చేయడానికే సంకల్పించి ఆ ఆశయంతోనే మీ కార్యాచరణలు చేస్తున్నారు.

● అవమానంతో కొట్టుమిట్టాడుతూ ఉండడం కూడా ఓ దివ్య ప్రణాళికే అని మీరు అర్థం చేసుకోగలగాలి. ఆ అవగాహన మీకు కావాలి.

●ఈ దివ్య ప్రణాళికలో ఒక రహస్యం ఉంది. మారుతున్న వ్యవస్థలో మీ ఆత్మస్థితిలో మీ ప్రయత్నాలను మీరు గమనించలేరన్నదే ఆ రహస్యం.మీ ప్రవర్తన మీకు కనిపించదు.మిమ్మల్ని మీరు దర్శించలేని పరిస్థితులలో మీరు ప్రవర్తిస్తున్నపుడు కొన్ని సంఘటనలు సంభవించి మిమ్మల్ని సరైన దారిలోనే నిలబెట్టి ఉంచుతాయి.ఈ ఎరుకను మీరు పొందండి.

● అసలు సమస్య అంతా దేవుళ్ళ వల్లే!మిమ్మల్ని సృష్టించిన మీ దేవుళ్ళకు మీరు అంటే ఇష్టం.కానీ వాళ్లలో ఎంతోమందికి మీ ఆవేశాల గురించీ,మీ అనుభూతుల గురించీ తెలియవు.వాళ్ళకు మీ ఆవేదనలు అర్థం కావు.వాళ్ళ వాస్తవాల వ్యామోహాలు వాళ్ళకున్నాయి.

● మిమ్మల్ని తమ అదుపులో ఉంచుకుంటున్న దేవుళ్ళు మీకు పరిమితమయిన, సంకుచితమైన భావ స్వాతంత్రాన్నే ఇచ్చారు. అందువల్లే వాళ్ళు మిమ్మల్ని అదుపులో ఉంచుకుంటున్న విషయమూ, వాళ్ళు ఉంటున్న విషయమూ మీకు కనిపించడం లేదు.

● "తెల్ల చొక్కాల,నల్ల చొక్కాల" జట్ల మధ్య జరిగే ఆటకు పైగా ఓ దివ్య ప్రణాళికే ఉందన్న విషయాన్ని మరచిపోకండి!ఎన్నో వ్యవస్థలలో మార్పులను మీరు ఎన్నోసార్లు తెచ్చారు!

★ Chapter -- 14★

★ ఉద్విగ్నతలు - సమయ చరిత్ర రహస్యాలు?★

● మానవుల్లో విశ్వపరిణామాన్ని వెల్లడించే విలువైన విషయాలెన్నో దాగి ఉన్నాయి.వీటినే మేం జన్యు సంకేతాలనీ, సంజ్ఞా సంఖ్యలనీ అంటాం.కాంతి జ్యామితీ సంబంధిత సూత్రాలే ఇవి.విశ్వాజీవరాసుల ఆవిర్భావానికీ, పునఃసృష్టికి అవి అత్యంత అవశ్యకమైన అంశాలు.

●మానవ జన్యువును సంపూర్ణ పూర్వ వైభవంతో పునర్నిర్మించడమే మా ఆశయం.దాని అమలు చేయడానికి మేం ముందుకొచ్చాం. ముందుకు వచ్చాం అనడం కన్నా కాలంలో వెనక్కి వచ్చాం అంటే బాగుంటుందేమో?

●అధ్యాత్మికాన్ని అవగాహన చేసుకోవడానికి ఆవేదనలే ఆవశ్యకాలు.ఆవేదనలే అనుభూతులను సృష్టిస్తాయి.భౌతిక మానసిక శరీరాలు కలిసి ఉన్నట్లే అనుభూతుల శరీరాలూ, ఆధ్యాత్మిక శరీరాలూ కలిసే ఉంటాయి.

● కోపం వల్ల లాభాలున్నాయి!కోపాన్ని విడిచిపెట్టాలని మీరు అనుకుంటూ ఉంటారు. కానీ కోపానికీ,భయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందనే విషయాన్ని మేం మరి మరీ నిచ్చయించి చెబుతున్నాం!వాటి వల్ల మీరు ఎంతో నేర్చుకుంటారు.మీ వ్యక్తిత్వాల చుట్టూ మీరు నిర్మించుకున్న పరిధుల్ని అధిగమించడానికి ఇవి సహాయం చేస్తాయి.అందువల్ల వాటిని మీరు స్వీకరించడానికి భయపడకూడదు.

●మీ కోపాలకూ, బాధలకూ కూడా పరమార్థాలు ఉన్నాయి!అవి మిమ్మల్ని ఎక్కడికో నడిపిస్తాయి. అవి మిమ్మల్ని తీసుకెళ్లే పరిస్థితులలోకి మీరు వెళ్ళడానికి సమ్మతించకపోయినా,సమ్మతించినా పరిస్థితి మాత్రం మారదు!మీరు ఒప్పుకున్నా,ఒప్పుకోకపోయినా జరగాల్సినవి మాత్రం జరిగే తీరుతాయి.

★ మీ అనుభూతులు ఇతరులకు ఆహారంగా ఉండడమే కాక మీ ఆత్మలకు కూడా పోషణలను అందిస్తూనే

ఉంటాయి.మీ వ్యక్తిత్వాలు వీటివల్లే ఏర్పడుతూ ఉంటాయి. మీ వ్యక్తిత్వపు ప్రకంపనలే మీరు.మీ అనుభూతి మీలో సృష్టించే ప్రకంపనలే మిమ్మల్ని గుర్తించే మీ నామవాచకాలు(పేర్లు) అవుతాయి.మీ అనుభూతులే మిమ్మల్ని నిర్మించి గుర్తింపును కలిగిస్తూ ఆ గుర్తింపు ప్రకంపనలను సృష్టి అంతటా ప్రచారాలు, ప్రసారాలు చేస్తాయి.

● దేన్నయినా స్వీకరించి,గుర్తించి, వదిలిపెట్టడానికి సిద్ధపడి ఉండండి.దేన్నో పట్టుకుని వ్రేలాడినా,దేనికో భయపడినా మిమ్మల్ని మీరు సంకుచితం చేసేసుకుంటారు.

●కాంతికుటుంబీకులైన మీకు అనుభూతులు అత్యంత అవశ్యకాలు.వాటితో మీరు స్నేహం సహచర్యం చేయండి.వాటి ద్వారానే మీరు మీ 12 చక్ర కేంద్రాలను అధిరోహించి బహుముఖ పరిధుల సామర్థ్యాన్ని సాధించగలుగుతారు.

● మీలాగే తమ అవస్థలతో అగచాట్లు పడుతున్న మీ స్నేహితుల్ని మీరు గౌరవించండి. కానీ వాళ్ళ ఇబ్బందులను మీరు స్వీకరించకండి!మీ అవస్థలను మీ అనుభవిస్తున్నట్లే వాళ్ళ అవస్థలను వాళ్ళనే పడనీయండి!ఓ సహాయాన్ని అందించి వాళ్ళ అవస్థలను పొడిగించే పనిని చెయ్యకండి!2,3 సార్లు మీ అనుభవాలను వాళ్ళతో చర్చించి అంతటితో ఆపేయండి.మీ బాధలన్నింటి గురించి వాళ్లకు చెప్పాల్సిన పని లేదు. అర్థమవుతోందా?మీ బాధలను మీరు ఏకరువు పెడుతున్న ఆ సమయంలోనే మీరు అతి ముఖ్యమైన విషయాన్ని మరచిపోతున్నారు. మీరు చేస్తున్న పనిని మానుకొని, చేతలను చెయ్యకుండా - మాటలను మాట్లాడుతున్నారు!.

●ఈ సృష్టిలో మీ అనుభూతులే మిమ్మల్ని మీ ఆధ్యాత్మిక శరీరాలతో అనుసంధిస్తూ ఉన్నాయి.ఇతర వాస్తవాలలో ఇలాంటి అనుభూతులే ఉండవు!ఆ అనుభూతులు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న ఈ ప్రపంచాలలోనే,ఈ కర్మభూమి లోనే సాధ్యపడుతాయి!అవి మీకు లభించి ఉన్న వరాలు!వాటిని ఈ జన్మలోనే మీరు ఆస్వాదించకుండా వదిలిపెడితే వాటిని చంపేస్తున్నట్లే లెక్క!

● ఓ బాధ,ఓ వేదన,ఓ దుఃఖం,ఓ ఆవేశం మీకు కలిగితే ఆ అనుభవపు ఆవశ్యకత ఏమిటో తెలుసుకునే ప్రయత్నాన్ని మీరు చెయ్యండి.ఆ బాధలను ఎందుకు పడాలో తెలుసుకోండి.వాటినుండి ఎలా బయట పడవచ్చునో వాటిని మీ శ్రేయస్సుకు ఎలా మళ్ళించుకోవచ్చునో నేర్చుకోండి.బాధలు పడాలో, వాటి నుంచి విముక్తి పొందాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ మీకుంది.అయితే ఆ సత్యాన్ని మీకు గుర్తు చెయ్యాల్సిన అవసరం మాకుంది.

★ Chapter -- 15★

★సంఘీభావం కోసమే భూమి దీక్ష ★

● భూమి చెబుతున్న మాటలను మీరు వినగలగాలి.తన సంతానం బాధ్యతాయుతంగా తయారవ్వడానికి ఎన్నో విపరీత పరిస్థితులను - తన బాహ్యంలో,అంతరంలో కూడా - ఎంతో ఓర్పుతో భూమి సహిస్తోంది!

● పరిస్థితులు విషమించినప్పుడు మానవులకు బాధ్యతా పాఠాలను నేర్పడానికి భూమి ఏం చెయ్యడానికైనా సిద్ధపడుతుంది. తన పట్ల గౌరవం చూపించే వారికి తన రహస్యాలను అన్నింటిని తానే విప్పి చెబుతూ మానవతను తీర్చిదిద్దుతుంది.

● మానవ చైతన్యంలో ఓ తీవ్రమైన పరిణామం ఏర్పడేలా కొన్ని గంటల వ్యవధిలో కొన్ని కోట్ల మందికి మరణాన్ని చేకూరుస్తూ భూమి తన రూపురేఖల్ని మార్చుకోవచ్చు!.

● మంచి విలువలు మీ జీవితంలో ప్రతిష్టింపబడకపోతే భూమి తన అవ్యాజమైన ప్రేమతో మానవ శుభేచ్ఛ కోసం తన ప్రకంపనాలను పెంచుకునే ప్రయత్నంలో మహాభయంకరమైన ప్రళయాలను కూడా తనలో జరుపవచ్చు.ప్రక్షాళన కార్యక్రమాన్ని స్వయంగా తానే చేపట్టవచ్చు.ఓ పుటలో కొన్ని కోట్లమంది భూమి మీద నుంచి తుడిచిపెట్టుకు పోతారు!అప్పుడు మిగిలిన వాళ్లంతా కళ్ళు తెరుస్తారు!సవ్యంగా ఆలోచనలు చేయడం ప్రారంభిస్తారు. మానవ స్వభావల్లో ఏర్పడే పరిణామాలే భూపరిణామాలను శాసిస్తాయి. మీ ఎదుగుదలే భూమి ఎదుగుదల అవుతుంది.భూమే మీరు మీరే భూమి.

●మీ శరీరాలనూ,మీ భూమినీ మీరు గౌరవించుకోగలగాలి.వీటిల్లో ఏది లేకున్నా మీ జీవితం ఉండదు.మీ దేహమూ, మీ గ్రహమే మీకు లభించి ఉన్న మహోన్నతమైన కానుకలు.

● భూగర్భ చమురు నిక్షిప్తాల కోసం త్రవ్వకాలు జరిపేముందు తమ కార్యం సానుకుల్యం కావాలని భూమిని ప్రార్థించే తత్వం మానవులలో మళ్ళీ ఏర్పడాలి. ఎన్నో అద్భుతాలు ఇందువల్లే సాధ్యమవుతాయి.

● భూమి ఓ ఘన పదార్థం కాదనీ, క్రోడీకరింబడి ఉన్న శక్తి సమీకరణమే భూమి అనీ, ఆలోచనలే ఆ శక్తిని సృష్టిస్తాయనీ మీరు అర్థం చేసుకోవాలి.

●భూమి మీద సామరస్యాన్ని సమ్మతించని కోట్లాదిమంది ఇక్కడి నుంచి నిష్క్రమిస్తారు.మీ పరిధులను విస్తృతం చేసుకోండి. ఉద్యోగ వ్యాపారాలు,నిద్రా భోజనాలే కాక ఇతర వాస్తవాలను కూడా గ్రహించండి.

★ Chapter -- 16 ★

★ సమయానికి ముందే వచ్చి ఉన్న సంస్కర్తలు★

●1960 నుండి ప్రారంభమైన దశాబ్ది చైతన్యం మేల్కొన్న సమయం. శాంతి,స్వాతంత్ర్య భావాలు ఉదయించిన దశకం.1990 నుండి అధ్యాత్మికత్వం భూమినంతా వ్యాపిస్తున్న సమయం! సంస్కర్తలు ఎప్పుడూ కాలానికి ముందుగానే భూమి మీద ఉంటారు!.

●కాంతిని పెంచే ప్రయత్నంలో విద్యుత్తు ప్రసారం అధికమైతే విద్యుత్తు బల్బు మాడిపోతుంది. అదే విధంగా శరీరంలో విద్యుత్తు శక్తి ప్రవాహాల నియంత్రణ సవ్యంగా ఉండకపోతే నాడీమండల వ్యవస్థ పాడైపోతుంది.

●మీరు కాంతి వాహకాలుగా స్థిరపడి ఉన్నారు కనుక మీ కాంతి క్షేత్రంలో కాంతి పుంజం ప్రవేశించడానికి వీలు కల్పించే ప్రవేశ ద్వారం ఒకటి ఏర్పడి ఉంది. శక్తి సంరక్షకులు దీని సహాయంతో మీరు అదుపులో ఉంచుకోగల కాంతిని నియంత్రిస్తూ మిమ్మల్ని దారి తప్పి పోనియకుండా కాపాడుకుంటూ ఉంటారు.

●ఓ గొప్ప పరివర్తనం భూమి మీద జరగబోతోంది.భూమి 2 ప్రపంచాలుగా విడిపోతుందని మేం ఇదివరకే మీకు చెప్పి ఉన్నాం. కాంతితో చరిస్తూ ఉన్న మీరు వెలుగు ప్రపంచంలోకి ప్రవేశిస్తారు. తక్కువ ప్రకంపనాలతో ఉండే ఇతర మానవులు భయమూ, అంధకారమూ,గందరగోళమూ,అదుపూ,అస్తవ్యస్తమూ ఉండే చీకటి ప్రపంచాలలోకే సర్దుకుంటారు.

●'ది కరాటే కిడ్' సినిమాను మీరు చూసే ఉంటారు.కరాటే నేర్చుకోవాలనుకుంటున్నా అబ్బాయికి ఓర్పు అసలు ఉండదు. తనకు కరాటే నేర్పిస్తున్న గురువును కూడా గురువుగా గుర్తించడు. గురువు తనకు అప్పజెప్పుతున్న పనులన్నీ వృథాయే అని ఆ అబ్బాయికి అనిపిస్తూ ఉంటుంది!తాను నేర్చుకుంటున్న చిన్న చిన్న విషయాలవల్లే చిట్ట చివరకు సంపూర్ణత ఏర్పడుతుందన్న విషయం ఆ అబ్బాయికి ఏ మాత్రమూ అర్థం కాదు. *మీరు ఆ కరాటే కిడ్ లాంటివారే.ఎన్నో చిన్ని చిన్ని అంశాలు మీ పరిధిలోకి వస్తూనే ఉన్నాయి.కానీ మీ అహంకారపు దృక్పథం వల్ల అవన్నీ కలిసి ఓ సంపూర్ణత ఏర్పడుతుందన్న విషయం మీకు అవగాహనలోకి రావడం లేదు.

●మీలో శక్తి విపరీతంగా పెరుగుతూ అదుపూ తప్పే పరిమాణంలో స్వీకరింపబడుతున్న సమయాల్లో కాస్త విశ్రాంతి తీసుకోవడమూ, చేస్తున్న పని నుంచి కొంత కాలం పాటు పక్కకు తప్పుకోవడమూ అవసరం అని మీకు అనిపిస్తూ ఉండవచ్చు.ఎంతో నిద్రపోవాలని, బద్ధకంగా అనిపించవచ్చు.ఈ పరిస్థితిలో మిమ్మల్ని మీరు నిందించుకోకండి.పరిస్థితిని యథాతథంగా స్వీకరించండి.

●ఏకధాటిగా 18 గంటలు నిద్రపోవాల్సి వచ్చినా మరేం ఫరవాలేదు!ఆ పనే చెయ్యండి!మీరు నిద్రపోతున్న సమయంలో ఏ యే సుదీర్ఘ లోకాలకు మీరు వెళ్తున్నారో, ఏ యే పనులు నిర్వర్తిస్తున్నారో మీకు అర్థం కాకపోవచ్చు!మీ శరీరంలో ఆ నిద్రవేళ్ళల్లో ఏ యే మార్పులు సంభవిస్తున్నాయో మీకు అర్థం కాకపోవచ్చు!మీ ఆధ్యాత్మిక అభివృద్ధి సరిగ్గా ఈ వేళల్లోనే జరుగుతూ ఉండవచ్చు!

●ఈ భూమి మీద మీ జీవితం ఓ భౌతిక దేహంతో మాత్రమే సాధ్యం.మీలో ఎందరో ఈ భూమి మీద ఎన్నోసార్లు జన్మించే ఉన్నా ఆ జన్మ లక్ష్యాలు ఏమిటో తెలుసుకోలేక సగం జీవితాలను వ్యర్థం చేసుకుని విసుగెత్తి పోయి ఉన్నారు.మీలో కొందరు మాత్రం ఆ లక్ష్యసిద్ధిని అందుకోగలిగి పరిపూర్ణులై భూమిపై బంధాల నుండి విముక్తులయ్యారు.

● మీ కర్తవ్యాన్ని నిరంతరం గుర్తు చెయ్యడానికే, మిమ్మల్ని కార్యోన్ముఖుల్ని చెయ్యడానికే మేం ఎంతో ఓర్పుతో మీకు సహాయంగా ఉంటున్నాం. సహాయం మీకు లభిస్తున్నా మీ కర్తవ్యాలను మీరు మాత్రమే నిర్వర్తించాల్సి ఉంటుంది.

● మీరు అర్థం చేసుకోవాల్సిన అతి చివరి రహస్యం మరణానికి సంబంధించినది.మిమ్మల్ని నమ్మించడానికి మేం ఎంతో కష్టపడాల్సిన రహస్యం ఇది - "మీరు విధిగా మరణించి తీరాలి అన్న నియమం ఏదీ లేదు" అన్నదే ఆ రహస్యం!ఈ భూమి మీద నుంచి వెళ్లిపోవాలంటే మీ భౌతిక శరీరాన్ని మరణం అనే అవస్థ ద్వారా భూమి మీదే వదిలిపెట్టి పోవాల్సిన పనే లేదు అని మిమ్మల్ని నమ్మించడానికే మేం ప్రయత్నిస్తూ ఉన్నాం!కేవలం మీ భౌతిక శరీరపు ప్రకంపనాలను మాత్రమే మార్చుకొని సశరీరంగా మీరు భూమి మీద నుంచి నిష్క్రమించవచ్చని మీరు అర్థం చేసుకోలేరా?.

● మీరు ఈ భూమి మీద మీ కార్యాచరణ పరిసమాప్తి తర్వాత ఈ ఆరోహణ క్రమంతో సశరీరంగా భూమి మీద నుంచి నిష్క్రమించి రోదసీ తలాలలోని ఉన్నతమైన స్వగృహ నౌకలను చేరుకొని అక్కడే జీవించగలుగుతారు!అదే మీ లక్ష్యం!ఆ నౌకలలో ఉంటూ మీ 3 పరిధుల బంధంలో చిక్కుకొని ఉన్న కళ్ళతో చూడలేని అనేక వాస్తవాలను సునాయాసంగా దర్శించగలుగుతారు!.

● భూమిని పునర్ నిర్మించే కార్యంలో కొనసాగితే మరికొంత కాలం మీరు భూమి మీద ఉండవచ్చు!ఆ తర్వాత మరి ఇతర ఉన్నత ఆశయాలతో మరెన్నో గ్రహాలను సంస్కరించే ప్రయత్నాలలో మీరు ప్రవేశించవలసి రావచ్చు!అలాంటి కార్యాలలో మీరు నిష్ణాతులన్న విషయాన్ని మీరు మరచిపోకండి!.

● భూమి నుంచి తప్పించుకున్న తర్వాత మీరు విశ్వంలో ఎన్నో చోట్లకు వెళ్ళవచ్చు. ఓ ఘనపదార్థం లాగా అధుపు అసాధ్యం అనిపించేలా కనిపిస్తూ ఉన్న ఈ భౌతిక దేహం ఓ దివ్య ప్రేరణా కల్పిత మాత్రమేనని,ప్రాజ్ఞులైన మీరు ఆ పరికరంతో దేన్నయినా సాధించవచ్చనీ తెలుసుకొని అందరికి ఘోషించి నిరూపించగలుగుతారు.

★ Chapter -- 17 ★

★ కాంతి భాష★

●ఎందరో మహా అవతారులూ, ఎందరో మహా బోధకులూ భూమి పరిధుల్లోపలికి చేరుకుని ప్రజ్ఞానాన్ని ప్రబోధించే పరికరాలను తమ వెంటే తెచ్చుకుని ఉన్నారు.

●కాంతి భాష అనేది ఓ రహస్య సాంకేతిక లిపితో భూమి మీద చిహ్నాలుగా కనిపిస్తుంది.ఈ భాష మీ 3 పరిధుల ప్రపంచానికి సంబంధించినది కాదు.

● కాంతి పరిజ్ఞానంలో వివిధ అంశాలలో నిష్ణాతులై ఉన్న 1,44,000 మంది ఆధ్యాత్మిక ఆచార్యులు ప్రస్తుతం భూమి మీదే ఉన్నారు.భూప్రణాళిక సర్వస్వాన్ని కాంతి పరిజ్ఞానంతో మీలో ప్రతిష్ఠితం చెయ్యగల నిష్ణాతులే వీరు.ఆ ప్రణాళికలో ప్రస్తుతం12 శక్తులు మాత్రం మానవ శరీరంలో నిర్మింపబడుతున్నాయి.ఈ 12 శక్తులూ12 రూపాలతో చిహ్నాలుగా మీకు కనిపిస్తాయి.

● ఆ చిహ్నాలన్నీ క్షేత్రగణిత జ్యామిత్రిక చిహ్నాలే.అందులో ఓ రూపం పిరమిడ్!ఈ పిరమిడ్ పాశస్త్యం ఏమిటి?మహా సుస్థిరతకు ఇది సంకేతం!విశ్వశక్తిని సమీకరించి నిలుపుకోగల సామర్థ్యం ఈ రూపంతో ఉన్న నిర్మాణానికి మాత్రమే సాధ్యం అవుతుంది!అత్యంత సమర్థవంతమైన సృష్టి చైతన్యానికి ఇది సంకేతం!సమాచార

గ్రహణానికీ, ప్రసారానికీ ఈ పిరమిడ్ నిర్మాణాలే అత్యంత క్రియాశీలక అవశ్యకాలయిన యంత్రాంగాలు!

● గోళాకార,సుడిలాగా పైకి సాగే తీగచుట్టలాంటి వర్తులకార చిహ్నాలు కూడా మీ శరీరంలో నిర్మింపబడతాయి.ఇంతేకాక సమాంతర రేఖల చిహ్నాలూ,సమ ఘన రూపాలూ,మెర్కాబా అనే పేరున్న పంచముఖ ఘనాల చిహ్నాలు కూడా మీ శరీరంలో చోటు చేసుకుంటాయి.ఎగిరే సామర్థ్యం ఉన్న మానవుడికి ఈ మెర్కాబా సంకేతం!ఏ సాంకేతిక చిహ్నం మీలో నిర్మింపబడుతుందో ఆ విషయం మీ దేహ ప్రణాళికను బట్టే,మీ సంకల్పం బట్టే ఉంటుంది - జరుగుతుంది. ఎన్నో అద్భుతలూ, ఎన్నో ఘనకార్యాలూ మీ వల్లే అవిష్కరింపబడుతాయి,జరుగుతాయి.

● మీలో ఎక్కువ మందికి వర్తులాకార చిహ్నాలే నిర్మింపబడతాయి.వృతం దైవత్వానికి,ఏకత్వానికి, పరిపూర్ణత్వానికి సంకేతం.మీలో కొందరికి పిరమిడ్ చిహ్నాలు నిర్మింపబడతాయి!భూమి మీద ఎన్నో అరణ్యాలలో ఇప్పటికీ వెలుగులోకి రాని పిరమిడ్లు ఎన్నో ఉన్నాయి!.

● అవధులు లేవని సంపూర్ణంగా నమ్ముతున్న వారికి పంచముఖ మెర్కాబా చిహ్నాలు శరీరాల్లో నిర్మితమవుతాయి.విశ్వంలో ఎక్కడికైనా సశరీరంగా పయనించగల సామర్థ్యం మీకు లభిస్తుంది.అలా పయనించాలన్న తీవ్ర ఆకాంక్ష మీలో ఉన్నప్పుడే ఆ మెర్కాబా చిహ్న నిర్మాణం మీకు సాధ్యపడుతుంది.శరీరం భూమి మీదే ఉండి అవధులు లేని చైతన్యం విశ్వానంతా పయనించి వస్తున్న పరిస్థితి ఉన్నప్పుడు ఓ మెర్కాబా చిహ్న నిర్మాణం మీ శరీరంలో జరుగుతుంది.

●కాంతి సమాచారం మరచుట్టు పద్ధతిలోనే భూమి మీదకు వస్తోంది. మీ జన్యువులు మరచుట్లులాగే ఉంటాయి.దీన్ని గురించిన అవగాహన మీలో ఏర్పడినప్పుడు అనంతానికి మరచుట్లే వారధులని మీకు అర్థం అవుతుంది.ఆ అవగాహనను పెంచుకుంటూ ఉండండి.

● కాంతి సమాచార శక్తి రూపాలు ప్రస్తుతం భూమి మీదకు వస్తున్నాయి. *భూమి మీద పంట పొలాలున్న ప్రదేశాల్లో కొన్ని వృత్తాకారాలూ,మరికొన్ని జ్యామితీక ఆకారాలూ ప్రత్యక్షమవుతున్నాయి.అవి దేనికి సంకేతాలో మీకు అర్థం కావడం లేదు.ప్రత్యేక ప్రకంపనాలకు ఇవి సంకేతాలుగా భూమి మీద వెలుస్తున్నాయి.వీటి సంఖ్య క్రమేపి పెరుగుతూ భూమి మీద ప్రత్యేక ప్రకంపనాలను నిర్మిస్తున్నాయి.

● అచిరకాలంలోనే చదరాలూ, దీర్ఘ చతురస్రాలూ మాత్రమే కాక చిత్రవిచిత్రాకృతుల్లో ఇళ్ళను మీరు నిర్మించుకుంటారు. నిర్మాణాల ఆకారాల,కోణాల వల్ల ఆ భవనాల్లో శక్తుల సమీకరణలు ప్రత్యేక రీతుల్లో జరుగుతాయి. జ్యోతిష్య శాస్త్రం ప్రత్యేక కోణాలకున్న శక్తి సమీకరణ సామర్థ్యాన్ని గుర్తిస్తుంది. కోణాలలో, ఆకారాలలో, స్వరూపాలలో శక్తులు కేంద్రీకృతం అవుతాయి.శక్తి సమీకరణాలు, శక్తి ప్రసారాలూ ఇలాంటి కోణాలూ, ఆకారాలూ, స్వరూపాలూ ఉన్న నిర్మాణాల ద్వారానే జరుగుతాయని మీరు గ్రహించాలి.

● ఓ మంచాన్ని గోడకు ఆనించి నిద్రించే కన్నా ఆ మంచాన్ని గది మధ్యలోకి జరిపి దానిపై పవళిస్తే శక్తి ప్రసారాలు మీ చుట్టూ చక్కగా జరుగుతాయని మీరు గ్రహించాలి.

● భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో జరిగిన విశ్వసమరంలో కాంతి సమాచారాన్ని వినియోగిస్తున్న వాళ్ళు పరాజితులయ్యారు. ప్రాథమిక సృష్టికర్త సర్వస్వంలో తానే ఉన్నాడు కనుక గెలుపు, ఓటములు ఎవరివన్న చర్చ ఏ సానుకూలతను సాధించదు!చీకటి,కాంతి రెండూ ఆ ప్రాథమిక సృష్టికర్త అంశాలే కనుక కాంతి చీకటితో, చీకటి కాంతితోనూ సర్దుకుని ఉండక తప్పదు!.

●పంట పొలాల మీద వృత్తాకార చిహ్నాలు ఎక్కువగా మనకు ఇగ్లాండులోనూ,యూరప్ మొత్తంలోనూ కనిపిస్తాయి. సోవియట్ యూనియన్ లోనూ, దక్షిణ అమెరికాలోనూ కూడా ఈ చిహ్నాలు దర్శనమిస్తున్నాయి.ఈ సంకేతాలను ఒకవిధంగా "చిత్రలిపులు"(HieroGlyphs) గా మనం అర్థం చేసుకోవచ్చు.రోజెట్టా ఫలకం(Rosetta stone) సహాయంతో ఈ చిత్రాలిపులను అనువదించుకుంటే మనకు ఒకవిధమైన అర్థం అవగతం కావచ్చు.

● భూమిపై పంట పొలాలలో రకరకాల ఆకారాలలో ప్రత్యక్షమవుతున్న చిహ్నాలు విశ్వపు శక్తి ప్రసారాలను

స్వీకరిస్తూ సానుకూలమైన ప్రకంపనా తరంగాలను భూమినంతా నింపుతూ, విశ్వంతో సామరస్యాన్ని సాఫల్యం చేస్తున్నాయి.భూమి మీది ఈ సంకేతాల నిర్మాతలు మహాపరిణితిని సాధించిన ప్రాచీన మాస్టర్లు - హాస్య ప్రవృత్తి కూడా ఉన్న మాస్టర్లు - గానే మనం వీరిని గుర్తించాల్సి ఉంది!పరిణితిని సాధించిన మహనీయులు సర్వస్వాన్ని ఓ వినోదంగానే దర్శిస్తారన్న విషయాన్ని మనం మరచిపోకూడదు!

★ Chapter -- 18 ★

★ చైతన్య సర్వ సమ్మేళనాలు★

● కాంతి మీకు సమాచారాన్ని అందిస్తుంది. సమాచారం మిమ్మల్ని బలోపేతుల్ని చేస్తుంది.కనుక జ్ఞానం లేనప్పుడు మీకు బలం లేనట్లే అనిపిస్తుంది.

● శబ్దం కూడా సమాచారాన్ని అందించే మరో వాహనమే. ప్రకంపనాలలో కాంతి లాగే శబ్దం కూడా ఓ భాగమే.మీరు కంటితో చూసి,చెవుల్తో వింటారు కనుక కాంతీ,శబ్దం వేర్వేరు శక్తి రూపాలుగా మీకు అనిపించినా వాస్తవంలో ఆ రెండూ కలిసే ఉన్నాయి.

●భూమి మీద నిర్మాణాల్లో, ముఖ్యంగా ప్రాచీన పవిత్ర క్షేత్రాల్లోని కట్టడాలలో ఉపయోగించిన శిలల్లో ఎంతో పరిజ్ఞానం, సమాచారం దాగి ఉంది. అదే విధంగా మీ శరీరపు అస్థి పంజరాల్లోని ఎముకల్లో కూడా ఎంతో విలువైన సమాచారం దాగి ఉంది.సమాచారం శిలాల్లోనూ,ఎముకలలోనూ భద్రంగా ఉంటుంది.

●కొన్ని టిబెట్ సన్యాసాశ్రమాలల్లో అనేక వేల ఏళ్లనుండి జాగ్రత్తగా అమర్చి ఉంచబడిన ఈ సన్యాసుల పుర్రెల లోని సమాచార నిక్షిప్తాలను శబ్దం సహాయంతో సలభంగా గ్రహించవచ్చు.సజీవంగా ఉన్నప్పటి సన్యాసుల ఆలోచనాలనూ, జ్ఞానాన్నీ,ఆ పుర్రెల ద్వారా మళ్ళీ మనం స్వీకరించి గ్రహించవచ్చు.

● స్ఫటికంతో పుర్రెను తయారు చేస్తూ ఉంటారు.ఎందుకో తెలుసా?స్ఫటికపు ఆకారాలు హోలో గ్రాఫిక్ కంప్యూటర్ల వంటివి కనుక!అనుసంధించబడిన వ్యక్తికీ,లేక ఓ జ్ఞానికీ,ఎంతో విలువైన సమాచారాన్ని జ్ఞానాన్ని ఆ స్ఫటికపు కపాలాలు అందించగలుగుతాయి. మీ శరీరంలోని అస్థికలు ఎంతో విలువైన జ్ఞాన నిక్షిప్తాలని మీరు అవగతం చేసుకోగలగాలి.

● మీ శరీరపు ఆవరణకు ఆవల ఉన్న చక్రాలను మీకు అందుబాటులోకి తెచ్చే మాధ్యమమే,వాహనమే శబ్దం.కొన్ని వాస్తవాలలో శబ్దాలు కాంతి చిత్రాలుగా పరివర్తనం చెందగలుగుతున్నాయి.శబ్దానికి ఓ భాష, ఓ స్వరూపమూ రెండూ ఉన్నాయి.

● శబ్దం శక్తిని ప్రేరేపిస్తుందని తెలుసుకోవడం రెండవ అంశం.శబ్దం ఓ ఉత్తుంగ తరంగాన్ని నిర్మిస్తుంది. ఈ శక్తి ప్రకంపనాలను మీరు ఇష్టం వచ్చిన మార్గంలో ప్రసరింపజేయవచ్చు. శబ్దాన్ని దురుద్దేశాలతో కూడా ఉపయోగించుకోగల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఉన్నట్లుండి చెలరేగి వినిపించే శబ్దాలు భయాన్ని సృష్టిస్తాయి.

● టెలివిజన్ సెట్ల నుండీ, ఇతర విద్యుత్ పరికరాల నుంచీ వస్తున్న చప్పుళ్ళ గురించి కూడా మీరు కాస్త ఆలోచించి చూడండి.

●యుద్ధాలను చేస్తున్న అడవి జాతివారు భీకరంగా సమర పొలికేకలు పెడుతుంటారు.తమ ప్రత్యర్థులపై విజయం కోసం దేవతల్ని ఆహ్వానిస్తూ సహాయలనూ అర్థిస్తూ, అరుస్తూ ఉంటారు.ఆ సమయాలలో సమయద్వారాల లోంచి శక్తి ప్రవాహాలు బలమైన రక్షణ కవచాలలాగా వాళ్ళ ముందు నిలుస్తాయి.ఆ సమరపు భీకరమైన పొలికేకలు వింటున్న ప్రత్యర్థులు భీతావహుల్ని చేస్తాయి.వాళ్ళ సమరోత్సాహం నశించి పోయి భయంతో వాళ్ళ నిచ్చేష్టులైపోతారు.

●ఓ పొలికేక మీలో సృష్టించే భీతావహస్థితిని గురించిన జ్ఞానము మీలో నిక్షిప్తమై ఉంది.మిమ్మల్ని ఉద్రేకుల్ని చేసి,నిర్వీర్యుల్ని చేసే,ప్రచండ శక్తి ఆ భీకర నాధాలకు ఉందని మీకు తెలుసు.

★ Chapter -- 19 ★

★ ఆత్మజ్యోతి ప్రజ్వలనం★

●భావనామయ శరీరంతో బాటు స్త్రీ,పురుష తత్వాలు కుడా అత్యంత అవశ్యకాలేనని మీరు గుర్తిస్తూ ఉండాలి.గత 5 వేల సంవత్సరాల క్రితం నుంచే పురుషాహంకారం ప్రబలి వర్ధిల్లుతోంది.స్త్రీ, పురుషుల్లో తీవ్రమైన ఎడబాటు ఏర్పడి,ద్వంద్వ ప్రవృత్తి, తప్పొప్పులు ఏర్పడ్డాయి. ప్రయత్న పూర్వకంగానే అవి భూమ్మీద సృష్టించబడ్డాయి.మీ దేవుళ్ళే దీనికి కారణం.మీ ఆవేదనలను తమ ఆహారంగా ఉపయోగించుకుని తమను తాము పోషించుకోవడం కోసం వారే మీ ప్రకంపనాల్లో ఉద్వేగాన్ని నింపారు.

●మీలోనే అంతర్లీనంగా ఉన్న ఆ స్త్రీకి,పురుషుడికి మధ్య ఓ సయోధ్యనూ,ఒద్దికనూ, సామరస్యాన్నీ,ఏకత్వాన్నీ మీరు సాధించాలి.ఆ ఏకత్వం మీ అంతరంగంలో సిద్ధించిన తర్వాత బాహ్యంలో కూడా అదే సామరస్యం అత్యంత సహజంగా ఆవిర్భవిస్తుంది. ఈ భూమి మీదకి మీరు రావడానికి ముఖ్య కారణం పురుషాహంకారాన్ని,అధిక్యతను రూపు మాపడనికేనని గుర్తించండి!

● కాంతి కుటుంబీకులైన మీరు మానవుణ్ణి పరివర్తించడానికే భూమి మీదకు వచ్చారు.మీరు నటిస్తున్న పాత్రలో పూర్తిగా లీనం అయిపోకుండా అంటీ అంటనట్లు మీరు జీవించగలిగితే బంధంలో మీరు చిక్కుకోరు,ఎప్పటికీ బలిపశువు కారు.

● పురుషుల శక్తి ప్రవాహల్లో అడ్డుకట్టలు ఎక్కువ - ఎందుకంటే పురుషుల్లో శక్తి ప్రవాహాలు మూలాధారం నుంచి స్వాధిష్ఠానం వరకూ మాత్రమే సాగి అక్కడితో ఆగిపోయి ఉన్నాయి కాబట్టి. పురుషుల అనుభూతి కేంద్రాలకు ప్రేరణ లభించడం లేదు.ఈ దౌర్భాగ్యం గత నాలుగైదువేల ఏండ్లనుంచీ ఏర్పడి వుంది.భూమి మీదికి శక్తిని నింపుతూ ఉన్న స్త్రీల అనుభూతి శక్తి - జీవధార శక్తి - సృజనాత్మక శక్తి కూడా నిస్తేజమై, నిద్రాణంగా ఉండిపోయి పురుషాధిక్యతనే ప్రోత్సహిస్తుంది. అనుభూతి శూన్యుడైన పురుషుడు ప్రంపంచాన్ని ఏలుతున్నాడు.

● స్త్రీ తత్వం అంటే ఆడవాళ్ళ తత్వం అని కాదు అర్థం. చైతన్యంలోని స్త్రీ వంతు భాగం అని.స్త్రీలే భూమి మీది సృష్టిలో ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నారన్న విషయాన్ని మరచిపోకండి. ఓ జీవం స్త్రీ శరీరంలోంచే వస్తుంది. కాబట్టి స్త్రీ తత్వంలోనే అనుభూతులు ప్రధానంగా ఉంటాయి. అనుభూతులు ఉండకపోతే జీవమే ఉండదు.

● పురుషుల శక్తి స్వాధిష్ఠాన చక్రం వద్ద గత 5 వేల ఏళ్ళ నుంచీ ఆగిపోయే ఉంది.ఇక స్త్రీల విషయాన్ని గమనిస్తే వాళ్ళ శక్తి విశుద్ధ చక్రంలో ఆగిపోయి ఉండి ఈ 5 వేల ఏళ్ళ క్రితం నుంచీ అనుభూతి శక్తుల్ని గురించి నోరు విప్పకుండా మూగవారైపోయి ఉన్నారు - ఏ ఆత్మజ్యోతిలో వారు భాగమో ఆ విషయాన్ని మరచిపోయి ఉన్నారు కనుక. ఆత్మజ్యోతిలో స్త్రీ పురుష తత్వాలు రెండూ రెండు సమభాగాలు,స్త్రీ శరీరమైన,పురుషుడి శరీరమైన ఆ రెండు శరీరాల్లోనూ ఉన్న ఒకే ఆత్మలోని రెండు సమభాగాలే స్త్రీ పురుష తత్వాలు.

●ఆత్మశక్తిలోని పురుష తత్వమే ప్రస్తుతం ప్రపంచాన్ని ఏలుతోంది. ఈ పరిస్థితి మారాలి.పురుషులు స్త్రీ లక్షణాలను అర్థం చేసుకోవడానికి తీవ్ర కృషి చేయాలి.స్త్రీలు కూడా తమ పురుష తత్వంతో సంపూర్ణ సహచర్యాన్ని సాధించాలి.

● కాంతి కుటుంబీకులైన మీరు భూమి మీద కాంతిని నింపడానికే, అర్థరహిత స్త్రీ పురుష సంఘర్షణలను భూమి నుంచి పారద్రోలడానికే,ఐక్యతను సమీకరించి సాధ్యం చేయడానికే,యుద్ధరహితంగా భూమిని ప్రభావితం చేయడానికే - భూమి మీదకు వచ్చారు.స్త్రీ పురుషులు పరస్పరాశ్రితులుగానే ఉండడానికే తప్ప నిరంతరం వైరంతో ప్రవర్తించడానికి కాదని ప్రబోధించడానికే భూమి మీదకు వచ్చారు.

★ Chapter -- 20 ★

★ ఉన్నత చైతన్య తలాలకు కామపు వారధి★

●మీ సజీవ గ్రంథాలయం(12 DNA ప్రోగులు) చెల్లా చెదరయిపోయి,మీ జన్యువులో ఓ జత ప్రోగులు మాత్రమే

సజీవంగా మిగిలి లోపించిన జ్ఞాపకాలతో కామం 'ఓ పునరుత్పత్తి కార్యం'గా మాత్రమే మిగిలి ఉంది.

● వేలాది సంవత్సరాల నుండి కామం ఓ హీనమైన చర్యగా వర్ణింపబడుతూ సాగిన బోధనల ఫలితమే మానవుడు ఈ ఆధ్యాత్మిక పారవశ్యాన్ని అందుకోలేక పోతున్నందుకు కారణం.వాస్తవంలో కామం దివ్యత్వంతో, పరమానందంతో మిమ్మల్ని అనుసంధించే వారిధే - పరిపూర్ణ ప్రజ్ఞను మీకు అందించే వంతెనే కామం!

● బహుముఖ పరిధుల వాస్తవాలకు మిమ్మల్ని చేర్చగలిగే సాధనంగా కామాన్ని మీరు గుర్తించాలి.మీ జననాంగాలు మిమ్మల్ని స్వస్థులను చెయ్యగలిగే, మిమ్మల్ని ఉత్తేజపరిచే,ఉన్నత ఆధ్యాత్మిక స్థితుల్లోకి చేర్చే పారవశ్య ప్రకంపనాలను సృష్టించగలుగుతాయి !ఆధ్యాత్మిక స్వేచ్ఛ ప్రాప్తికీ జగత్ సృష్టికి కామమే మూలం!

● కామ ప్రవృత్తి ఒక్క భాగస్వామితోనే ఉండడం అత్యుత్తమం!

● విశృంఖల కామ ప్రవృత్తిలో నిజాయితీ లోపిస్తుంది.మీ వ్యక్తిత్వం మరుగున పడిపోతుంది.పరిపూర్ణ స్వీకారంతో, పూర్తి విశ్వాసంతో మీ భాగస్వామితో మిమ్మల్ని పంచుకోండి.అనివార్య పరిస్థితుల ప్రాబల్యం వల్ల మీ సంబంధాలు భగ్నం అయితే మరో భాగస్వామిని మీరు పొందవచ్చు.మీ ప్రకంపనాలకు అనుగుణంగా ఉన్న మరో వ్యక్తిని మీరు వరించవచ్చు.

●మీ ఆత్మదర్శనానికి కామమే మూలమని గ్రహించండి!

● కామపు ప్రయోజనం సంతానోత్పత్తి కోసం మాత్రమే కాదు!మానవుడు దివ్యత్వాన్ని అందుకోవడానికి కామమే వారధి!పిల్లలను కనాలా అక్కర లేదా?అని నిర్ణయించుకునే హక్కు మానవుడికి ఉంది.పిల్లలు అక్కర్లేదు అనుకుంటే కేవలం ఓ సంకల్పాన్ని చెప్పుకొని పిల్లలు పుట్టకుండా చేసుకోగల సామర్థ్యం మానవులకు ఉంది!

●ప్రేమ అనుభవమే పరిపూర్ణమైన కామ పారవశ్య ప్రకంపనాలను నిర్మిస్తుంది.ప్రేమే చైతన్యాన్ని నిర్మిస్తుంది.

●మీలోని 3 వ,4 వ,శక్తి కేంద్రాలైన మణిపురక, అనాహత చక్రాలు అనుభూతుల,కరుణల ఆత్మవృత్తిలోకి మిమ్మల్ని నడిపిస్తాయి.మీ ఆత్మతో మిమ్మల్ని అనుసంధానం చేస్తాయి.మీ ఆత్మకు బహుముఖ పరిధుల సామర్థ్యం ఉంది.ఆ సామర్థ్యంతో ఏకకాలంలో, అనేక తలాలలో,అనేక రూపాలతో మీరు జీవించగలుగుతున్నారు.

●కామం గురించి చర్చించాలని మాకు ఆకాంక్ష ఉంది.కామం ఓ రహస్య విద్యగా భూమి మీద నిలచి ఉంది.గుప్తశాస్త్ర పరిజ్ఞానం ఉన్న ప్రవీణులకు కామశక్తి ప్రయోజనాల గురించి కొంత తెలుసు.

● మానవులైన మీరు విద్యుదస్కాంత శక్తి పూరితమైన జీవాలు.అనురక్తితో మైథునంలో ఉన్న జంటలోని విద్యుదస్కాంత క్షేత్రాలు విలీనమై ప్రేమ ప్రకంపనాలతో సంయోగం చెందినప్పుడు అత్యద్భుతమైన విషయాలు సంభవమవుతాయి.

● కామం ఓ రోత కార్యమని వర్ణించడానికి ప్రస్తుతం వినియోగించబడుతున్న ప్రచారపు పద్ధతి ఎయిడ్స్ ,చర్మవ్యాధుల లాంటి వాటితో మానవులను భయపెట్టడమే.సవ్యమైన కామం,ప్రేమా మీలో ఉండయించకపోవడానికి ప్రధాన కారణం ఈ కామం చెడ్డది అన్న ప్రచారలే.

●కామ పారవశ్యపు ఉత్కృష్ట అనుభవమే మీ ప్రకంపనాలను శృతి చేసి మీ వ్యక్తిత్వాన్ని మీకు గుర్తు చేస్తాయి.బహుముఖ పరిధులలో మీ విభిన్న రూపాల సంయోగం మీ భౌతిక దేహంలోనే ఏర్పడుతుంది.12 శక్తి క్షేత్రాల తోనూ మీరు అనుసంధింపబడి మీ 12 జన్యుప్రోగుల్లోని సూక్ష్మ కాంతి కేసరాలు కాంతితో ప్రజ్వలించి పునర్జీవనం అయినప్పుడే మీలో ఈ సామర్థ్యం ఏర్పడుతుంది. మీ విజ్ఞానమయకోశం నిర్వర్తించాల్సిన కార్యం ఇది.

● మహా చైతన్యపు ద్వారాలను తెరిచే తాళం చెవే ఈ కామం. కామాన్ని సవ్యంగా మీరు స్వీకరించగలగాలి.

●మీ ప్రకంపనాలకు అనుగుణ్యంగా ఉండే వ్యక్తుల సహచర్యం మీకు లభించనంత వరకూ మీరు ఏకాంతవాసంలోనే ఉండండి. ఏకాంతవాసాన్నే మీరు అభ్యసించాలి.ఒంటరితనం అన్నది ఓ మానసిక స్థితి మాత్రమే. మీరు వాస్తవంలో ఎప్పుడూ ఒంటరివారు కారు.

● పరిణితి పథంలో సాగుతూ ప్రకంపనాలను అధ్యయనం చేస్తున్న మీలో కామ ప్రవృత్తి కొంత గందరగోళాన్ని కూడా సృష్టించవచ్చు.మీ శరీరాలు కలుసుకున్నప్పుడు,మీరు ఇతరులను కౌగిలించుకున్నప్పుడు మీ ప్రకంపనాలను ఇచ్చి పుచ్చుకుంటూ ఉంటారు. సంభోగానుభవంలో మీ శరీరంలో కొన్ని హార్మోన్లు విడుదల అవుతాయి.ఆ హార్మోన్లు శరీరపు కణాలలో కొన్ని శక్తులను జాగృతం చేస్తాయి.జీవసారపు పరస్పర ప్రసారాలు,ఓ విద్యుదస్కాంత శక్తి ప్రసారాలు రెండు శరీరాల మధ్యా జరుగుతాయి.

● మీ కామోద్దీపనాన్ని ప్రేరేపించే బాధ్యతను ఇంకొకరి మీదికి తోసెయ్యకుండా స్వయంతృప్తిని మీరే కల్పించుకోవచ్చు!మిమ్మల్ని మీరే ఉద్రేక పరచుకోవచ్చు!అందులో ఏ తప్పు లేదు!మీ కామశక్తిని దుర్వినియోగం చెయ్యకుండా మరోవైపు దాన్ని మళ్లించి ప్రయోజనాన్ని పొందవచ్చు.

●మీ ఇరువురి మధ్య ఓ ప్రేమబంధం ఉన్నప్పుడు మీ నుంచి ప్రకంపనాలు మరొకరికి ప్రసరమవుతూ ఉంటాయి.ఆ ప్రేమ బంధం శాశ్వతమే కానక్కర్లేదు.కానీ ఆ ప్రేమబంధం ఒకరిపట్ల మరొకరికి గౌరవంతో,ఉభయుల మధ్యా శక్తి ప్రసారాలు సాగడానికి తగ్గ స్థాయిలో ఉండాలి.ప్రేమ ఉండని చోట శక్తి ప్రసారాలు జరగవు.

● ఆత్మవిలీనం సాధ్యపడే ప్రకంపనలున్న ప్రేమనే మీరు పొందాలి.అలాంటి ప్రేమను అర్థం చేసుకోవడానికి మీరు ఎన్నో స్త్రీ, పురుష జన్మలను పొంది ఉన్నారు.

●కామ ప్రవృత్తి ఈ భూమి మీద ఎన్నో పరీక్షలకు గురి కావాల్సి వస్తుంది. కామం విషయంలో మిమ్మల్ని మీరే నిందించుకునే పరిస్థితులు కూడా ఈ భూమి మీద ఏర్పడుతాయి.

●మీ అనేక జన్మల అనుభవాల వల్ల మీకు ప్రస్తుతం కామ వికారాల గురించీ, సవ్యమైన కామం గురించీ సరైన అవగాహన ఏర్పడి ఉంది. అలాంటి అవగాహన లేని వాళ్ళయినా కొందరికి తీవ్ర పరిణామాలనూ,తీవ్ర విమర్శలనూ ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

● ఈ భూమి మీద కామం ఉన్నత ప్రకంపనాలలోకి మిమ్మల్ని చేర్చడానికే ఉంది. దివ్యప్రకంపనాలతో మిమ్మల్ని అనుసంధింపజేయగల సాధనమే కామప్రకంపనలు.మీ దివ్యత్వాన్ని మీకు అందించగల సాధనమే కామం.ఈ ప్రాథమిక సత్యాన్ని మానవులు మరచిపోవడమే ఓ దౌర్భాగ్యం.

● ఇంకో వాస్తవాన్ని కూడా మీరు గ్రహించాలి.కామ ప్రకంపనలే మిమ్మల్ని దైవత్వంతో విలీనం చేస్తుందన్న విషయాన్ని మీకు అర్థం కాకుండా అడ్డుపడడానికీ, ఆ సవ్యకామప్రకంపనాల శృతి మీలో ఏర్పడకుండా చేయడానికి ఈ విశ్వవాసులు కొందరు ప్రయత్నాలను విజయవంతంగా చేయగలిగారు.మానవుడి మీది ఆధిపత్యం కోసమే ఇది జరిగింది.

● కామాన్నీ అనుభవించవచ్చు!సంతానాన్నీ పొందవచ్చు అని మాత్రమే భోధింపబడింది.కానీ కామప్రకంపనలతో దివ్య ప్రకంపనలను అందుకోవచ్చు; సంప్రజ్ఞతను సాధించుకోవచ్చు - ముక్తి పొందవచ్చు అన్న బోధన మాత్రం జరగలేదు!

● కామాన్ని మీ ఉనికిని మీరు అందుకోవచ్చు!మీరు ఎవరో తెలుసుకోవచ్చు!బహుముఖ పరిధుల సామర్థ్యాన్ని సాధించవచ్చు!

★ Chapter -- 21 ★

★ మూడు పరిధుల్లో మీ వికాసపు బాధ్యత ★

◆ ప్రతి రోజూ రెండు మూడు సార్లు మీకేం కావాలో వాటిని నిచ్చయించి చెప్పుకోవడానికి కొంత సమయాన్ని కేటాయించుకోండి.మీ అంతరంలోనీ, బాహ్యంలోనీ శక్తి కేంద్రాలు జాగృతం అవ్వడానికి కాంతి ప్రకంపనలను ప్రతిరోజూ ఆహ్వానించండి. ఈ కాంతి ప్రకంపనాన్ని మేం కాంతి పుంజం అని అంటూ ఉంటాం.

◆ ఓ కాంతిపుంజం మీ శరీరానికి బయట ఉన్న 5 శక్తి కేంద్రాలలోంచీ, మీ శరీరంలోని 7 శక్తి కేంద్రాలలోంచీ ప్రవేశించి పయనిస్తున్నట్లు ఊహించుకోండి.ఈ 12 శక్తి కేంద్రాలు ఓ సమాచార వ్యవస్థ కేంద్రాలే. కాంతిపుంజం ప్రసారం ఈ శక్తి కేంద్రాల్లో సుళ్ళు తిరుగుతూ పయనించి, ప్రకంపనాలను మీ శరీరంలో ప్రేరేపించి,మీ జన్యువుల్లోని కాంతి కేసరాలను జాగృతం చేసి,పనిచేయిస్తూ మీ జన్యువును 12 ప్రోగులపురి గా సజీవం చేసి 12 సుడులనూ నిర్మిస్తాయి.

◆ శరీర సమతుల్యతను అభిలషిస్తున్న వారందరూ నిత్యమూ ఓ విధమైన ప్రాణాయామాన్ని,శ్వాస ప్రక్రియను ఆచరించి తీరాలి!శరీరంలోని జీవకణాలకు ప్రాణవాయువు పుష్కలంగా అందడానికి ఈ శ్వాస ప్రక్రియ అత్యంత ఆవశ్యకం!

◆ శక్తి తీవ్రతను పెంచుకోవాలని ఆశిస్తున్న వారికోసం మేం మరో అభ్యాసాన్ని ప్రతిపాదిస్తున్నాం. రోజుకు 3 సార్లు వేగంగా ఆత్మ ప్రదక్షిణాలను మీరు చెయ్యాలి. కనీసం రోజుకు ఒక్కసారైనా 33 సార్లు మీరు ప్రదక్షిణలు చేస్తూ గిర్రున తిరగాలి.ఈ ప్రదక్షిణలు ఎడమవైపు నుంచి కుడివైపుకు జరగాలి.చేతులు చాచి మీ బొటన వేలు మీద ధ్యాస ఉంచి 33 సార్లు మీరు గిర్రున తిరగాలి.ఇలా రోజుకు 3 సార్లు,ఒక్కోసారి 33 ప్రదక్షిణల వంతున,మొత్తం 99 ప్రదక్షిణలను మీరు చెయ్యాలి.

◆ తిరగడం పూర్తయ్యాక - మీరు మీరు ఎన్నిసార్లు తిరిగినా సరే - మీ చేతుల్ని నమస్కారం పెడుతున్నట్లు రొమ్ము దగ్గర ఆనించి మీ రెండు కాళ్ళనూ మీ భుజాల మధ్య ఎంత దూరం ఉంటుందో అంత ఎడంగా ఉంచి,భూమిమీద స్థిరంగా నిలబడండి.అలా స్థిరంగా నిలబడి ఉంటూనే కళ్ళు తిరుగుతున్న అనుభవాన్ని కళ్ళు తెరుచుకునే గమనించండి.ఇలా చేస్తే ఎంత కాలం మీరు ఈ భూమి మీద ఉండగలరో - కనీసం మీ మూడు పరిధుల సామర్థ్యం మీకున్న ఈ భూమి మీద - మేం చూస్తాం.ఈ ఆత్మ ప్రదక్షిణాల వల్ల మీ చక్ర శక్తి క్షేత్రాలు కూడా తీవ్రంగా పరిభ్రమించి మీ సమాచార గ్రహణా సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి.

◆ మీరు అవలంబించాల్సిన పద్ధతి ఏంటంటే సంకల్పించడం - శ్వాసించడం - కాంతి పుంజాన్ని వినియోగించడం - గిర్రున తిరగడమే!దీనితో పాటు మరో విషయాన్ని కూడా జోడించి ప్రస్తుతం చెప్పబోతున్నాం.

◆ ఋణవిద్యుత్కణ జీవులై శీఘ్రగతిలో మీ ప్రకంపనలను పెంచుకోవాలని ప్రయత్నిస్తున్న వాళ్ళు కనుక మీరు ఎక్కువ మంచినీళ్ళు త్రాగుతూ ఉండాలి.నీళ్లు మంచి విద్యుత్ వాహకం కనుక మీ శరీరపు వ్యవస్థలో విద్యుత్ ప్రవాహాలు చక్కగా జరుగుతాయి.

◆ భూమి మీదే స్థిరంగా ఉండడానికి మంచి పద్ధతి ఆరు బయటికి వెళ్ళి స్థిరంగా భూమి మీద కూర్చోవడమే! కాబట్టి ప్రకృతిలోకి పయనించండి!ఓ చెట్టు పక్కన నుంచోండి,లేకపోతే కూర్చోండి.ఆరు బయట సూర్యరశ్మి ప్రసరిస్తున్న చోట్లో ఓ కుర్చీ వేసుకుని సుఖంగా ఏ పుస్తకమో చదువుతూ కూర్చోండి.ఈత కొట్టడానికి వెళ్ళండి - లేకపోతే నీళ్లలోకి మీ కాళ్ళను మునిగి ఉండేలా వ్రేలాడిస్తూ ఒడ్డున కూర్చోండి. ఇవన్నీ పంచభూతాలు. వీటివల్లే భూమి ఏర్పడుతుంది. వాటిని మీరు మీ అనుభూతితో తెలుసుకోవచ్చు.

◆ మీకు బోధింపబడిన అన్ని విషయాలనూ కాస్త కట్టిపెట్టి మీ శరీరం చెబుతున్న విషయాలను పట్టించుకోవడం ప్రారంభించండి.మీ అలవాట్లు ఎన్నో నిరంతరం మారుతూ ఉంటాయి.గతంలోని మీ ఆహారపు అలవాట్లు ప్రస్తుతంలో అలాగే ఉండడం లేదు.గతంలో మీకు ఇష్టమైన పదార్థాలు ఇప్పుడు ఇష్టంగా ఉండకపోవచ్చు.

◆ మీకు ఇష్టం ఉండని ఆహారం మీలో వికారాలనే సృష్టిస్తుంది.మీ దేహ ప్రకంపనాలకు భిన్నంగా అవి ఉంటాయి.జంతువులను ప్రేమతో పెంచరు - పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తూ పెంచరు - స్టెరాయిడ్లనూ,యాంటీ

బయాటిక్స్ లనూ ఉపయోగించి వాటిని పెంచుతారు.అలాంటి మాంసాహారాన్ని స్వీకరిస్తున్న మీలో దుర్భరమైన ప్రకంపనలే కలుగుతాయి.కాబట్టి మాంసహారాన్ని వర్జించండి.

◆ మీ జన్యువు 12 ప్రోగుల పురిలో పూర్తిగా జాగృతం అయినప్పుడు మీలో పరిపూర్ణమైన ఆరోగ్యం వెల్లివిరుస్తుంది.అప్పుడు మీ మెదడు సామర్థ్యంతో పని చేస్తుంది. మీరు మేధావులవుతారు. బహుముఖ ప్రజ్ఞావంతులవుతారు. అతీంద్రియ శక్తులు మీలో ఏర్పడుతాయి.

◆ ఆత్మోన్నతి కోసమే, ఆత్మాభ్యుదయం కోసమే,అత్యంత వేగంతో పరిణామక్రమం పరుగులు తీస్తుంది. ఈ పుస్తకపు రచన ఉద్దేశ్యం కూడా ఇదే.కీలకమైన రహస్యలన్నీ ఈ పుస్తకంలోనే దాగి ఉన్నాయి."కాంతి శరీరధారులే మీరు; ఈ భూమే ఓ సజీవ గ్రంథాలయం".

◆ బహుముఖ పరిధుల్లో జీవించడం మాకు సహజం.ఓ గురుతర బాధ్యతతో మీకు జ్ఞానం అందించే ప్రయత్నాన్నే మేం చేస్తున్నాం. సాధించాల్సిన బాధ్యత మాత్రం మీదే.ఓ పర్వత శిఖరాగ్రాన్ని అధిరోహించి ఒక్క అడుగు ముందుకు నడిచి ఆ కొండ పక్కనే గాల్లో నిలబడే సామర్థ్యం మీకు కలగాలి. ప్రస్తుతం ఈ భూమి మీద కాంతి పరిరక్షకులు లక్షలాది మంది ఉన్నారు!

★ Chapter -- 22 ★

★ మహోన్నత విశ్వకాంతి తరంగం★

◆ సమయ ద్వారాల్లోంచి మహోత్తుంగ కాంతి తరంగాలు మీ భవిష్యత్తు నుంచి భూమి మీదకు వస్తున్నాయి.మా గురువుల సహకారంతో మా ఆశయాలకు అనుగుణ్యం అయిన పరిజ్ఞానాన్ని మీకు అందించే ప్రయత్నాన్నే మేం చేశాం.

◆ మీ జ్ఞాపకాలను మేల్కొలపడానికి ఈ పుస్తకం ప్రయత్నం చేస్తోంది.అనేక భ్రమలతో కొట్టుమిట్టాడుతున్న మీ వాస్తవాన్ని మీకు విడమరిచి చెబుతోంది మీ ఉనికి పరమార్థాన్ని.మీకు వివరించి చెబుతోంది.

◆ మహితాత్మకమైన శక్తిని పొందు పరచుకొని ఉన్న '22 సంఖ్య' ను ఉపయోగించుకుంటూ మా చివరి సందేశాన్ని గురుతర సంకేతాత్మక సంఖ్య అయిన ఈ 22 వ అధ్యాయంలో మేం మీకు అందిస్తున్నాం.ఓ మహత్తరమైన గురుబోధను మీ భౌతిక వాస్తవంలో ముద్రించి ప్రకటించే - సంకేత సంఖ్య ఇది.

◆ మీ భవిష్యత్తు నుండి సమయద్వారాల గుండా భూమి మీదకు వస్తున్న మహోన్నత కాంతి పరిజ్ఞాన తరంగాల ప్రథమ వీక్షణం 1993 వ సంవత్సరం నుండి ప్రారంభమై ఎందరో వాటిని గ్రహించగలిగారు.

◆ ఓ ఆవరణలో బంధింపబడి ఉన్న కాంతే పదార్థమని మీరు గుర్తుంచుకోండి!మీ కాంతి శరీరాల పునర్నిర్మాణం జరుగుతున్నప్పుడు మీ అణువుల పొందిక మారుతుంది!భౌతిక తత్వం కాస్త సడలి ఓ అధ్యాత్మికత్వం మీ జీవితంలో ఏర్పడుతుంది!మీ శరీరం స్వీకరిస్తున్న కాంతి మీ జీవకణాలకు మరింత స్వేచ్ఛను ప్రసాదిస్తూ మీ భౌతిక దేహపు సాంద్రతను గణనీయంగా తగ్గించి వేస్తుంది!

◆ సాంద్రత తగ్గిన భౌతిక దేహం,రోగనిరోధక శక్తిని కూడా గణనీయంగా పెంచుకొని స్వయం నాశకత్వాన్ని కలిగి ఉండక, స్వయం పునఃసృష్టి చేసుకుంటూ, స్వయం పోషకంగా తయారవుతుంది.

◆ మీ హేతువాదపు మనస్సు మాటలను మీరు విస్మరించగలిగినప్పుడే - "ఇదంతా సాధ్యమేనా?" అనే సంశయాన్ని మీరు విడనాడినప్పుడే - ఇవి వాస్తవంలో ఏర్పడుతాయి. సంఘం ఈ మాటలను ఎప్పుడూ ఒప్పోకోదు.సంఘం మాటలను మీరు పట్టించుకోకూడదన్న విషయాన్ని మేం ఇంతకన్నా ఎక్కువ సార్లు చెప్పలేం!

◆ సంఘం విషయంలో మీకు ఎక్కువ కష్టాలు ఎదురవుతాయి. సంఘం మాట వినాలో, ఆత్మబోధను వినాలో మీరు నిచ్చయించి తేల్చుకోవాలి!ఆ రెండింటిలో ఏది పవిత్రమైనదో మీరు గ్రహించాలి!మీ అనుభూతులను మీరు

విశ్వసించాలి.మీ సహజ అవబోధననే మీరు వినాలి.

◆ కాంతి పరిజ్ఞానాన్ని గుర్తిస్తూ - మీ ఉనికి అంతరంలోని బంగారు సుళ్ళల్లో ప్రతిధ్వనిస్తూ వినిపిస్తున్న నిశ్శబ్ద గుసగుసలను మీకు అందిస్తున్న ఈ పుస్తకాన్ని చదువుతూన్న మీకందరికీ ఇవే మా చివరి కృతజ్ఞతలు.మిమ్మల్ని గౌరవిస్తూ,మిమ్మల్ని గుర్తిస్తూ, మీకు మేం సహకరిస్తున్నాం.ఈ భూమిని విశ్వపు సజీవ గ్రంథాలయంగా తీర్చిదిద్దే,స్వేచ్ఛా స్వాతంత్రాల్ని సుప్రతిష్టించే కాంతిశరీర ధారులందరికి మా సహకారాలు సదా ఉంటాయి.

★★ పునర్జీవం పొందబోయే మీ గతం కోసం మీ భవిష్యత్తులో మా వర్తమానం మీ ఉనికి ప్రాభవం కోసం మేం నిరీక్షిస్తున్నాం!★★

★★ *మీకు సహకరించడం మా భాగ్యం!*★

★ 💐🙏🙏 *THE END* 🙏🙏💐